నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 27-7-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:283 పేజీలు:6 వెల: రూ.1/-

కేంద్ర బడ్జెట్ లో వివక్షకు వ్యతిరేకంగా నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కాను

–తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రాష్ట్ర హక్కులను దెబ్బతీయడం, నిధులు విడుదల చేయకపోవడం వంటి వాటికి నిరసనగా ఢిల్లీలో జులై 27 న జరిగే నీతి ఆయోగ్ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కాబోవడం లేదు. కేంద్ర బడ్జెట్ లో చూపిన వివక్షకు వ్యతిరేకంగా తాను నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కానని రేవంత్ రెడ్డి శాసన సభలోనే జులై 24న తీర్మానంపై చర్చ జరిగేప్పుడు తెలిపారు."ప్రధాని నరేంద్ర మోడీ నీతి ఆయోగ్ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు. నీతి ఆయోగ్ సమావేశం జులై 27న జరుగనున్నది. తెలంగాణ ముఖ్యమంత్రిగా (నేను) నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాను. తెలంగాణ హక్కులను దెబ్బతీయడం, తెలంగాణకు రావలసిన నిధులను విడుదల చేయకపోవడానికి, తెలంగాణకు ఇవ్వాల్సిన అనుమతులు ఇవ్వకపోవడానికి నిరసనగా ఆ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాను" అని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం పేరుకే సమాఖ్య స్ఫూర్తి గురించి చెప్పుకుంటుందే తప్ప బడ్జెట్ లో తెలంగాణకు చేయాల్సినంత అన్యాయం చేయనే చేసింది అని అసెంబ్లీ తీర్మానాంలో పేర్కొన్నారు.

చురక

పదేళ్లుగా పవర్లుండి
పడిపోయిన కెరటం
ప్రతిపక్షం హోదే నేడు
ప్రజలిచ్చిన కిరీటం

పాత్రనింకా విస్మరిస్తే
భవిష్యత్తే ముల్ల బాట
సర్కారును చెండాడ
శక్తెక్కడ వృధా మాట

9440433475

ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎల్.ఆర్.ఎస్ అమలు - భట్టి

హైదరాబాద్, జులై 26: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యంత పటిష్టంగా లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్.ఆర్.ఎస్)ను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందులో భాగంగా ఈ రోజు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన కార్యాలయలంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేంలోనే ఎల్.ఆర్.ఎస్ విధివిధానాలపై పూర్తి స్థాయిలో కసరత్తు నిర్వహించారు. ఎల్.ఆర్.ఎస్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారుకలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

ఎల్.ఆర్.ఎస్ అనుమతుల కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు వీలైనంత వేగంగా పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచన చేశారు. ఇందు కోసం 33 జిల్లాల్లో ప్రత్యేకంగా ఒక టీములను రూపొందుకోవాలని చెప్పారు. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డెప్యుటేషన్ తీసుకోవాలన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో ఫైనాన్స్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు, ల్యాండ్ అండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జీహెచ్ఎంసీ కమిషనర్ కాట అమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

మరో 90రోజుల్లో మరో 30వేల ఉద్యోగాలను భర్తీ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మరో 90రోజుల్లో మరో 30వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా పట్టినాగులపల్లిలో తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు నా శు భాకాంక్షలు.. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామని,ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెల నిండా సంతోషిస్తున్నారు.

ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేసా మన్నారు. సమాజాన్నికాపాడాలన్న ఉ ద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నా. ఈ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతుంది.

అందులో భాగంగానే విద్య, వ్యవసా యానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయించాం. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యత నిచ్చామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖు జీతం అందించి ఉ ద్యోగులకు ప్రభుత్వంపై విశ్వాసం కల్పించామని చెప్పారు.నిరుద్యోగులకు, విద్యార్థులకు నా సూచన ఒక్కటే... మీకు సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించండి.. మీ సమ స్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటాదన్నారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణానికి వేగవంతం..అమెరికా నుంచి మెషీన్లు - మంత్రి కోమటిరెడ్డి

–విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి
–ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ
–ప్రతి నియోజకవర్గం కేంద్రంలో సమీకృత వసతి గృహం
–నల్లగొండలోని ప్రాజెక్టులకు అధిక నిధుల కేటాయించినట్టు వెల్లడి

నల్గొండ, జులై 26: నల్లగొండ జిల్లాలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం కోసం త్వరలో అమెరికా నుంచి యంత్రాలను తెప్పించనున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. శుక్రవారం నల్లగొండ మండలంలోని దొనకల్ గ్రామంలో రూ 3 కోట్లతో నిర్మించనున్న 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నల్లగొండ పట్టణంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఆయన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తమది రైతు సంక్షేమ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వాలు మునుపెన్నడు వ్యవసాయ రంగానికి కేటాయించని విధంగా బడ్జెట్లో 72,659 కోట్లను కేటాయిం చామన్నారు. రూ 31 వేల కోట్ల రూపా యలతో రుణమాఫీని అమలు చేస్తు న్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజ కవర్గ కేంద్రంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో 20 ఎకరాల లో సమీకృత వసతి గృహ నిర్మాణా లను చేపడతా మని చెప్పారు. ఎస్ఎల్బీసీ సొరంగం, బ్రాహ్మణ వెల్లంల, శివన్న గూడెం, పాలమూరు రంగారెడ్డి , సీతారామ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభు త్వం ఈ బడ్జెట్లో అధిక నిధులను కేట ాయించిందని మంత్రి వెంకటరెడ్డి తెలిపారు.కాగా, తెలంగాణ బడ్జెట్‌పై గగ్గోలు పెడుతున్న కేసీఆర్ కేంద్ర బడ్జెట్‌పై ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి రెడ్డి డిమాండ్ చేశారు. . తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయం చేస్తే కేంద్రంపై ఇప్పటికి కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. బడ్జెట్‌లో కేటాయింపుల విషయంలో జరిగిన అన్యాయాన్ని అదే రోజు సాయంత్రం ప్రెస్ మీట్ పెట్టి రేవంత్ రెడ్డి ఖండించారని గుర్తు చేశారు. బీజేపీ వైపు బీఆర్ఎస్ అడుగులు పడుతున్నాయని అందుకే తెలంగాణ వ్యతిరేక బడ్జెట్ పెట్టినా నోరు మెదపడం లేదని ఆరోపించారు.

ఏపీ, బీహార్‌లలో ఎన్డీయేకు మద్దతు ఇచ్చినందుకే భారీగా నిధులు కేటాయించారన్నారు. వారు మద్దతు ఉపసంహరించుకుంటే ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని అప్పుడు రాహుల్ గాంధీ ప్రధాని అవుతారన్నారు. ఆ భయంతోనే బీజేపీ ఆ రెండు రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు జరిపిందన్నారు. తాము నీతి అయోగ్ మీటింగ్‌కు అసెంబ్లీలోనే తేల్చి చెప్పామని.. కేసీఆర్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ఫైర్ అయ్యారు. వ్యవసాయ రంగానికే రూ.73 వేల కోట్లు బడ్జెట్‌లో తాము ఉంచామని అయినా బీఆర్ఎస్ నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. కేవలం 6 నెలల కోసమే తమ ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తాన్ని బడ్జెట్‌లో పెట్టిందని, చెప్పిన పథకాలతో పాటు కొత్త వాటిని కూడా తమ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

కోకాపేట వరకు రెండో దశలో మెట్రో రైలు

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నగరంలో మెట్రో రైలు రెండో దశ, దూరం అంచనాలు పెంచారు. రెండో దశలో ప్రభుత్వం ప్రతిపాదనలను సమీక్షించి కొత్త ప్రతిపాదనలను రూపొందించినట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. మొదట రాయదుర్గం నుంచి విప్రో కూడలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని యూఎస్ కాన్సులేట్ వరకు 8 కిమీ. దూరాన్ని ప్రతిపాదించారు. అయితే ఇప్పుడు దీనిని కోకాపేటలోని నియోపోలిస్ వరకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో మరో 3.3 కిమీ. పెరిగింది. దాంతోపాటు అంచనాలు కూడా పెరిగాయి.నాగోలు, ఎల్బీనగర్, చాంద్రాయణ గుట్ట, మైలార్ దేవ్ పల్లి కూడలి నుంచి జల్ పల్లి మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు మొదట 29 కిమీ. ఎయిర్ పోర్ట్ మెట్రో మార్గాన్ని అంచనా వేశారు. అయితే దీనిని 4 కిమీ. పెంచారు. ఇదే కారిడార్ లో మైలార్ దేవ్ పల్లి నుంచి ఆరాంఘడ్, కొత్త హైకోర్టు వరకు 5 కిమీ. మెట్రో మార్గాన్ని పెంచారు. రెండో దశలో దీనిని ప్రతిపాదించారు. కాగా నాగోలు, ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట మెట్రో ఇంటర్ చేంజ్ స్టేషన్లను అభివృద్ధి చేయనున్నట్లు తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు.

విద్యార్థులకు షూ పంపిణీకి సీఎం రేవంత్ శ్రీకారం..

హైదరాబాద్, జులై 26: జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం తమ నివాసంలో ప్రారంభించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూళ్ల, కాలేజీల్లో చదువుతోన్న సుమారు 27వేల మంది విద్యార్థులకు ఉచితంగా షూ అందిస్తున్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సేవలను ముఖ్యమంత్రి అభినందిం చారు.

ధరణిపై రేవంత్ సమీక్ష

హైదరాబాద్, జులై 26: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ధరణిపై నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ సీఎస్ శాంతికుమారి, కోదండరెడ్డి, కే కేశవరావు పాల్గొన్నారు. ధరణిలో సమస్యలు, మార్పులు చేర్పులు ఇతర అంశాలపై సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ధరణి సమస్యల పరిష్కారానికి లోతుగా అధ్యయనం చేయాలన్నారు. శాశ్వత పరిష్కారం చేపట్టాలని సూచించారు. సవరణల వల్ల కొత్త సమస్యలు రాకుండా చూడాలన్నారు. మార్పులు, చేర్పులపై ప్రజాభిప్రాయం, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వారి అభిప్రాయాల మేరకు సమగ్ర చట్టం తేవాలన్నారు. అవసరమైతే అసెంబ్లీలో ధరణిపై చర్చ చేపడదామన్నారు.

జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం

జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సమావేశంలో కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకలు.. సీఎస్ శాంతి కుమారి సమీక్ష

హైదరాబాద్, జులై 26: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సీఎస్ ఆదేశించారు. డీజీపీ జితేందర్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, పోలీసు, విద్యుత్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆర్అండ్‌బీ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో సీఎస్ పలు సూచనలు చేశారు.

గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ముందుగా ముఖ్యమంత్రి పరేడ్ గ్రౌండ్‌లోని సైనిక అమరవీరుల స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తారని చెప్పారు. అనంతరం గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తారని ఆమె తెలిపారు. వేడుకల సందర్భంగా అసెంబ్లీ, కౌన్సిల్, హైకోర్టు, రాజ్‌భవన్, సెక్రటేరియట్ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు.

జాతీయ పతాకం ఎగురవేసే ప్రధాన డయాస్ వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బీ శాఖను సీఎస్ కోరారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ఆయనను అతిథులు అందరూ చూసేందుకు వీలుగా ప్రధాన డయాస్ ఏర్పాట్లు ఉండాలన్నారు. వేడుకలు నిర్వహించే పరిసర ప్రాంతాలలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి పారిశుద్ధ్య పనులలో ఎలాంటి లోపాలు ఉండరాదని పురపాలక శాఖను ఆదేశించారు. అంబులెన్స్, నర్సింగ్ అసిస్టెంట్లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.

ప్రముఖులకు, అధికారులకు, వేడుకకు హాజరయ్యేవారికి ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను కేటాయించడంతో పాటు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని పోలీసు శాఖకు సూచించారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని ఫైర్ శాఖను, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వెయ్యి మంది కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నామని కల్చరల్ డిపార్ట్‌మెంట్ అధికారులు సీఎస్‌కు తెలిపారు. సాంప్రదాయ వస్త్రధారణతో కళాకారుల ప్రదర్శనలు వేదికకు వన్నె తెచ్చేలా ఉంటాయని అధికారులు వివరించారు.

కేరళ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల గవర్నర్ కార్యాలయాలకు సుప్రీంకోర్టు నోటీసులు

న్యూ డిల్లీ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స):, కేరళ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల గవర్నర్ కార్యాలయాలకు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. తాము ప్రతిపాదించిన పలు బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇక ఇదే అంశంపై బెంగాల్ ప్రభుత్వం కూడా దేశ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. రాష్ట్రపతికి పంపించాల్సిన పలు బిల్లులకు గవర్నర్లు ఆమోదం తెలవకుండా పెంగింగ్‌లో ఉ ంచారంటూ రెండు రాష్ట్ర ప్రభుత్వాలూ తమ పిటిషన్‌లో పేర్కొన్నాయి. ఏడాదికిపైగా సుమారు 8 బిల్లులను పెండింగ్‌లో పెట్టారని.. అందుకు గల కారణాలను కూడా వెల్లడించట్లేదని తెలిపాయి. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పరిద్వాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడి ధర్మాసనం ఆయా గవర్నర్ కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది.

తల్లులు మొక్కల బోనం.. పిల్లలు అక్షర బోనం..

నిజామాబాద్, జులై 26 : నిజామాబాద్ జిల్లాలోని జిల్లా పరిషత్ కంజర ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులు వనమోత్సవ కార్యక్రమాన్ని వినూ త్నంగా నిర్వహించి తల్లిని మించిన దైవం లేదనే సందేశాన్ని అందించారు. నిజామాబాద్ జిల్లా శివార్లలోని కంజర్ గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్ హైస్కూల్ కంజర్ లో తల్లుల మొక్క బోనాలు పిల్లలు అక్షర బోనాలు అంటూ వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల తెలియజేశారు.

ముందుగా చిన్నారులంతా బోనా లతో వచ్చిన తమ తల్లులందరికీ మొ క్కలనిచ్చారు. ఆ బోనాలను స్వీకరించి డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా పాఠశాలలోని సరస్వతీ విగ్రహం వద్దకు తీసుకొచ్చి బోనాలు సమర్పిం చారు. మొక్కలు నాటే ప్రదేశానికి తీసుకెళ్లిన అనంతరం పాఠశాల విద్యా ర్థులు తమ తల్లి పాదాలను నీటితో కడిగి వారితో కలిసి మొక్కలు నాటినట్లు గోపాలకృష్ణ తెలిపారు.

భారత్‌తో సంబంధాలు చాలా కీలకం..

- పాక్‌కు సాయాన్ని నిషేధించాలి.. అమెరికా కాంగ్రెస్‌లో కీలక బిల్లు

న్యూ డిల్లీ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మిత్రదేశాలైన జపాన్, ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, నాటో కూటమితో సమానంగా భారత్‌ను చూడాల్సిన అవసరం ఉందని అమెరికా సెనేటర్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు అమెరికన్ కాంగ్రెస్ లో కీలక సభ్యుడు మార్కో రుబియో గురువారం ఓ బిల్లు ప్రవేశపెట్టారు. భారత్‌తో సైనిక సహకారాన్ని మరింత పెంపొందించుకోవాల్సిన అసవరం ఉ ందని బిల్లులో పేర్కొన్నారు.భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని ఈ బిల్లు గుర్తు చేసింది. భారత్‌కు వ్యతిరేకంగా ఉ గ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తేలితే పాకిస్థాన్‌కు భద్రతా సాయాన్ని నిషేధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. సాంకేతికత బదిలీ, ఆయుధాల సహకారంలో భారత్‌కు అండగా ఉండాల్సిన అవసరం ఉందని బిల్లు ప్రతిపాదిస్తోంది.మరోవైపు ఇండో ? పసిఫిక్ ప్రాంతంలో చైనా దురాక్రమణ వైఖరిని అనుసరిస్తోందని అమెరికా కాంగ్రెస్‌లో ప్రవేశ పెట్టిన బిల్లు స్పష్టం చేస్తోంది. ఇది ఆ ప్రాంతంలోని అమెరికా భాగస్వామ్య దేశాల సార్వభౌమాధికారాన్ని, స్వయంప్రతిపత్తికి ఆటంకం కలిగించ డానికి ప్రయత్నిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో చైనాను అడ్డుకోవాలంటే భారత్‌తో సత్సంబం ధాలు కొనసాగించడం చాలా కీలక మని వెల్లడించింది.అయితే, ఈ బిల్లు చట్టరూపం దాల్చడంపై ఆందోళన నెలకొంది. ఈ ఏడాది నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం డెమోక్రాట్లు, రిపబ్లికన్ల మధ్య తీవ్ర విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా బిల్లు గట్టెక్కడం కష్టమని నిపుణులు చెబుతున్నారు.

నేటి కందం- నేటికీ అందం

చాలగ నభినందించెద
మేలును గలిగించగ-మధు మేహము నాపన్
తాలిమితో శ్రమియించగ-
లీలగ విజ్ఞులను-ఇన్సులిను నందించన్

(27-7-1921 ఇన్సులిన్ కనుగొన్న రోజు)

–రాధశ్రీ
సెల్:9494481210

పేదరికాన్ని గెలిచి, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి? !

(27 జూలై 'ఏ పి జే అబ్దుల్ కలాం వర్ధంతి' సందర్భంగా)

భారత 11వ రాష్ట్రపతిగా (2002-07) విశిష్ట సేవలందించి 'ప్రజా ప్రసిడెంట్'గా ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసిన అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931న ప్రముఖ దక్షిణ భారత తీర్థ స్థలమైన రామేశ్వరం పట్టణంలోని పేద తమిళ ముస్లిమ్ కుటుంబంలో ఆశియమ్మ - జైనులబ్దీన్ దంపతులకు జన్మించారు.

కష్టాల కడలిలో బాల్యం?:

రామేశ్వరంలో పాఠశాల విద్య, తిరుచురాపల్లి సెయింట్ జోసెఫ్ కాలేజీలో భౌతిక శాస్త్రం (1954), మద్రాస్ యంఐటిలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ (1960) పట్టాలు పొందారు. అతి సాధారణ విద్యార్థి దశ నుంచి అసాధారణ మేధావిగా కలాం ఎదిగిన క్రమం విలక్షణం, ఆశ్చర్యకరం, సదా అనుసరణీయం. పడవలు నడిపే వృత్తిలో పేరుగాంచిన కలాం కుటుంబం, వ్యాపారంలో నష్టం రావడంతో కష్టాల కడలిలో ఎదురీదుతూ, పట్టుదలతో చదువులను కొనసాగిస్తూ, పేపర్ బాయ్‌గా పని చేస్తూ, ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌ను పూర్తి చేయగలగడం నేటి యువతకు ప్రేరణాత్మకం. జననం సాధారణమే కావచ్చు, మరణం మాత్రం చరిత్ర సృష్టించేదిగా ఉండాలని కలాం జీవితం చెప్పకనే చెప్పుతున్నది.

భారత క్షిపణి పితామహుడిగా?.:

నాలుగు దశాబ్దాల ఉద్యోగపర్వంలో ఏరోస్పేస్ సైంటిస్ట్‌గా, సైన్స్ అడ్మినిస్ట్రేటర్‌గా విలక్షణ సేవలందించే క్రమంలో డిఆర్‌డిఓ (డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలంప్‌మెంట్ ఆర్గనైజేషన్), ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్) సంస్థల్లో పరిపాలనాదక్షుడిగా, మిలటరీ మెసైల్ రూపశిల్పిగా తన సత్తా చాటి 'భారత క్షిపణి పితామహుడు (మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా)'గా కీర్తించబడ్డారు. ప్రధాని ముఖ్య వైజ్ఞానిక శాస్త్ర సలహాదారుగా, డిఆర్‌డిఓ సెక్రటరీగా 1992 నుంచి 1999 వరకు పని చేశారు. స్వావలంభన దిశగా భారతదేశాన్ని న్యూక్లియర్ ఎనర్జీ కలిగిన దేశంగా నిలపటానికి 1998లో పోక్రాన్-? పరీక్షలను పర్యవేక్షించి ప్రజల చేత జేజేలు అందుకున్నారు. భారత వాయు సేనలో ఫైటర్ పాయిలెట్‌గా పని చేయాలనుకున్న కలాం ఏరోస్పేస్ శాస్త్రజ్ఞుడిగా ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగారు. ఉద్యోగిగా తన సీనియర్స్ డా: విక్రమ్ సారాభాయ్, ఆచార్య సతీష్ ధవన్, డా: బ్రహ్మ ప్రకాశ్ లాంటి దిగ్గజాల వద్ద నాయకత్వ పటిమను, అంతరిక్ష శాస్త్రసాంకేతిక మెలకువలను నేర్చుకున్నారు. 1969లో ఇస్రోకు బదిలీ అయిన కలాం నేతృత్వంలో భారత తొలి సాటలైట్ లాంచింగ్ వెహికిల్ (యస్‌యల్‌వి-3)ను రూపొందించుటలో విజయం సాధించారు. 1970-90ల మధ్య పియస్‌యల్‌వి (పోలార్ సాటలైట్ లాంచింగ్ వెహికిల్), యస్‌యల్‌వి-3లను అభివృద్ధి చేయుటలో ప్రధాన భూమికను నిర్వహించారు. 'బాలిస్టిక్ మెసైల్' టెక్నాలజీతో 'ప్రాజెక్ట్ డెవిల్', 'ప్రాజెక్ట్ వాలియంట్'లను రూపొందించడంలో మార్గదర్శనం చేశారు. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మెసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఐజియండిపి) ద్వారా కలాం చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా ? 3.88 బిలియన్ పెట్టుబడితో పరిశోధనలు కొనసాగించారు. 'అగ్ని', 'పృథ్వి' మెసైల్‌లను విజయవంతంగా నిర్మించగలిగారు.

బహుముఖ ప్రజ్ఞాశాలిగా?:

ఇంజనీర్, సైంటిస్ట్, రచయిత, ఆచార్యులు, ఉపాధ్యాయుడు, రాజకీయవేత్తగా బహుముఖీన ప్రతిభ కలిగిన అబ్దుల్ కలాం బోధనలు అనితరసాధ్యాలు. నేను చేయగలననే దృఢ సంకల్పమే విజయాలను అందిస్తుందని, ఎవరి తలరాతను వారే లిఖించుకోవాలని, నిజాయితీగల హృదయంతోనే వ్యక్తిత్వం వ్యక్తం అవుతుందని బోధనలు చేశారు. 'ఉన్నత కలలు కనండి, సాకారానికి కఠోర సాధన చేయండి' అంటూ నినదించిన కలాం జీవితం తెరిచిన పుస్తకం, యువతకు మార్గదర్శకం. 1998లో చవకైన 'కలాం-రాజు కరోనరీ స్టంట్'ను, 2012లో 'కలాం-రాజు టాబ్లెట్ పిసి' హెల్త్‌కేర్ కంప్యూటర్‌ను రూపొందించారు. టెక్నాలజీ సహాయంతో ఆర్థిక, వ్యవసాయ, ఆరోగ్య, విద్యారంగాలను పరిపుష్టం చేయవచ్చని గట్టిగా నమ్మిన కలాం ముందు చూపు అద్వితీయం. రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన కలాం 'లీడ్ ఇండియా-2020' ఉద్యమాన్ని ప్రారంభించి ఐదేళ్ళలో 5 లక్షల యువతకు మార్గదర్శకం చేయాలనే లక్ష్యాన్ని ఛేదించుటకు సఫల కృషి చేశారు.

కలాంను వరించిన పురస్కారాలు?:

25 జూలై 2002న రాష్ట్రపతి పదవిని చేపట్టి భారత తొలి పౌరుడిగా 'ప్రజల ప్రసిడెంట్'గా పేరు తెచ్చుకున్నారు. భారత అత్యుత్తమ 'భారత రత్న' అవార్డు పొందిన ఏకైక తొలి సైంటిస్ట్, బాచిలర్ కలాం అనంతరం రాష్ట్రపతిగా విశిష్ట సేవలు అందించారు. అనేక అగ్ర విద్యాసంస్థలు ఐఐయం, ఐఐయన్‌సి, ఐఐఐటి, బిహెచ్‌యు, అన్నా విశ్వవిద్యాలయాలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా అమూల్య సేవలు, అనుభవసారాలను బోధనల రూపంలో అందజేశారు. తన జీవితకాలంలో 40కి పైగా విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకోగలిగారు. అత్యుత్తమ పౌర పురస్కారం భారత రత్నతో పాటు పద్మవిభూషణ్, పద్మ భూషన్, ఇందిరా గాంధీ జాతీయ సమైక్యత ఆవార్డు, వీర సావర్కర్, శస్త్ర రామానుజన్, వాన్ బ్రాన్ లాంటి పలు అవార్డులతో సన్మానాలు అందుకున్నారు. తన అనుభవాలను, ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించాలనే సదుద్దేశ్యంతో 'వింగ్స్ ఆఫ్ ఫైర్', 'ఇండియా-2020', 'ఇగ్నైటెడ్ మైండ్స్', 'ఇండామిటబుల్ స్పిరుట్స్' లాంటి పలు పుస్తకాలు రచించారు.

విద్యార్థులతో ముచ్చటిస్తూనే?:

26 జూలై 2015న ఐఐయం, షిల్లాంగ్‌లో విద్యార్థులతో ముచ్చటిస్తూనే 83వ ఏట తుది శ్వాస విడిచిన ఏ పి జె అబ్దుల్ కలాం జీవితం ఆసాంతం అనుసరణీయం, సదా స్మరణీయం. బలమైన విజయకాంక్షతోనే అపజయాలను అధిగమించాలని, విద్య అనే రెక్కలతోనే సగర్వంగా ఎదిగాలంటూ నినదించిన కలాం దార్శనికత పరమ పవిత్రం, యువ ప్రగతికి ఇంధనం.

'సక్సెస్ అంటే మన సంతకం ఆటోగ్రాఫ్‌గా మారాడమే' అన్న కలాం 'కల అంటే నిద్రలో వచ్చేది కాదని, నిద్ర రానివ్వకుండా చేసేదని' నమ్మిన అపూర్వ మూర్తిమత్వ నిధి మన అజేయ అబ్దుల్ కలాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

'దర్బార్ హాల్' కు 'గణతంత్ర మండపం' అని, 'అశోక్ హాల్' కు 'అశోక్ మండపం' అని కొత్త పేరులను పెట్టడమైంది

న్యూఢిల్లీ, జులై 25 :భారతదేశ రాష్ట్రపతి కార్యాలయం గాను, నివాసం గాను ఉన్న రాష్ట్రపతి భవన్ దేశానికి ఒక ప్రముఖ ప్రతీక కావడంతో పాటు దేశ ప్రజల అమూల్య వారసత్వంగా కూడా ఉంది. ఈ భవనాన్ని ప్రజలకు మరింత ఎక్కువగా అందుబాటులోకి తీసుకు వచ్చే ప్రయత్నాలు నిరంతరంగా జరుగుతూ వస్తున్నాయి.

భారతీయ సాంస్కృతిక విలువలకు, నాగరికతకు అద్దం పట్టేవిగా రాష్ట్రపతి భవన్ లోని పరిసరాలను తీర్చిదిద్దే కృషి అదే పనిగా సాగుతోంది.

దీనికి అనుగుణంగా రాష్ట్రపతి భవన్ లో 'దర్బార్ హాల్' , 'అశోక్ హాల్' అనే పేరులతో ఉన్న రెండు ప్రముఖ పెద్ద గదులకు ఆ యా పేరులను మార్చివేసి వాటికి వరుసగా 'గణతంత్ర మండపం', 'అశోక్ మండపం' అని కొత్త పేరులను పెట్టినట్లు రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము సహర్షంగా తెలియజేశారు.

'దర్బార్ హాల్' ముఖ్యమైన కార్యక్రమాల కు నెలవు. ఇక్కడ జాతీయ పురస్కారాల ప్రదానం వంటి వేడుకలు ఈ హాల్ లో జరుగుతాయి. 'దర్బార్' అనే మాట భారతీయ పాలకులతో పాటు బ్రిటిషు వారి న్యాయస్థానాలు, సభలకు సూచికగా ఉన్నది. భారతదేశం గణతంత్రంగా మారిన తరువాత ఈ మాట కు పొంతన లేకుండా పోయింది. 'గణతంత్రం' అనే భావన ప్రాచీన కాలం నుంచి భారతీయ సమాజంలో వేళ్లూనుకొంది. దీనితో ఈ హాల్ కు 'గణతంత్ర మండపం' అనే పదం చక్కగా సరిపోయింది.

'అశోక్ హాల్' మౌలికంగా చాలా మంది నృత్యం చేయడానికి తగినంత చోటు ఉన్న పెద్ద గది (బాల్ రూమ్). 'అశోక్' అనే మాట "అన్ని రకాల బాధల నుంచి విముక్తిని పొందిన" వ్యక్తి , లేదా "ఎలాంటి శోకానికి లోను కాని" వ్యక్తి అనే అర్థాన్ని సూచిస్తుంది. అంతేకాకుండా, 'అశోక్' అనే పదం ఏకతకు, శాంతియుత సహజీవనానికి ప్రతీకగా నిలచిన అశోక చక్రవర్తి ని కూడా స్ఫురణకు తీసుకు వస్తుంది. అశోకుడు సారనాథ్ లో స్థాపించిన నాలుగు సింహాల తో కూడిన స్తంభం భారతదేశ గణతంత్రానికి జాతీయ చిహ్నం. అశోక అనే మాట భారతీయ మత సంబంధ సంప్రదాయాల తో పాటు కళల్లోనూ, సంస్కృతిలోనూ ప్రగాఢ ప్రాముఖ్యం కలిగిన అశోక వృక్షానికి కూడా సంకేతంగా ఉంది. 'అశోక్ హాల్' పేరును మార్చివేసి 'అశోక్ మండపం' గా వ్యవహరించడం భాషలో ఏకరూపత ను తీసుకు రావడంతో పాటుగా ఆంగ్లీకరణ గుర్తులను రూపుమాపి, అదే కోవలో 'అశోక్' అనే పదంతో ముడిపడ్డ మౌలిక విలువలను స్థిరపరచడమే అవుతుంది.

ఇరవై అయిదో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా జులై 26న కార్గిల్ ను సందర్శించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 25 :ఇరవై అయిదో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రేపు 2024 జులై 26న ఉదయం పూట సుమారు 9 గంటల 20 నిమిషాల వేళలో కార్గిల్ యుద్ధ స్మారకానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేరుకోనున్నారు. కార్గిల్ యుద్ధం లో ప్రాణాలను ఆహుతి ఇచ్చిన అమర వీరులకు ప్రధాన మంత్రి శ్రద్ధాంజలి ఘటించనున్నారు. షింకున్ లా సొరంగ మార్గ ప్రాజెక్టులో భాగంగా తొలి పేలుడు ఘట్టాన్ని ప్రధాన మంత్రి వర్చువల్ మాధ్యమం ద్వారా ఆరంభించనున్నారు.

లేహ్ కు ప్రతి రుతువులోనూ సంధానాన్ని సమకూర్చడానికి ఉద్దేశించిన శింకున్ లా ప్రాజెక్టు లో 4.1 కిలో మీటర్ ల పొడవైన రెండు మార్గాల సొరంగాన్ని నిర్మించనున్నారు. దీని నిర్మాణం నిమూ - పదుమ్ - దార్చా రహదారిలో సుమారు 15,800 అడుగుల ఎత్తున జరుగనుంది. శింకున్ లా సొరంగం ఒకసారి నిర్మాణాన్ని పూర్తి చేసుకుందా అంటే గనక ఇది ప్రపంచంలో అత్యంత ఎత్తయిన ప్రదేశంలో రూపుదిద్దుకొన్న సొరంగ మార్గంగా పేరు తెచ్చుకోనుంది. షిన్ కున్ లా సొరంగ మార్గం మన సాయుధ దళాలకు, పరికరాలకు శీఘ్రగతిన, నిరంతరాయ రాకపోకల సౌకర్యాన్ని అందించడం ఒక్కటే కాకుండా లడఖ్ లో ఆర్థిక, సామాజిక అభివృద్ధిని కూడా ప్రోత్సహించనుంది.

అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్ ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో కర్ణాటకలోని మాండ్య, యాదగిరి జిల్లాల్లో లిథియం వనరుల అన్వేషణ

హైదరాబాద్, జులై 25: కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యులు), పీఎంవో, అణు ఇంధన విభాగం, అంతరిక్ష శాఖ, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, అణు ఇంధన శాఖకు చెందిన అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్ ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ (ఏఎండీ) కర్ణాటకలోని మాండ్య, యాదగిరి జిల్లాల్లో లిథియం వనరుల ఉనికిని గుర్తించినట్లు తెలిపారు. లిథియం వనరులను గుర్తించడానికి, అంచనా వేయడానికి కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో ప్రాథమిక సర్వేలు, పరిమిత ఉపరితల అన్వేషణ జరిగింది. కర్ణాటకలోని మాండ్య జిల్లా మర్లగళ్ల ప్రాంతంలో 1,600 టన్నుల (జీ3 స్టేజ్) లిథియం వనరులను ఏఎండీ ఏర్పాటు చేసిందని నేడు రాజ్య సభలో అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి రాతపూర్వక సమాధానమిచ్చారు.

ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ లోని కోర్బా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో సంభావ్యత కలిగిన ప్రాంతాల్లో లిథియం కోసం ఏఎండీ అన్వేషణ చేస్తోందని డా. జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఏదేమైనా, రాజస్థాన్, బిహార్, ఆంధ్రప్రదేశ్ లలో ఉన్న ప్రధాన మైకా బెల్టులు, ఒడిశా, చత్తీస్ గఢ్, కర్ణాటకలోని పెగ్మటైట్ బెల్టులు లిథియం వనరులకు దేశంలో సంభావ్యత కలిగిన భౌగోళిక ప్రాంతాలు.

హిమాచల్ ప్రదేశ్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డీఏఈ)కు చెందిన అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ (ఏఎండీ) ఇటీవల నిర్వహించిన ప్రాథమిక సర్వేలో హమీర్ పూర్ జిల్లాలోని మసాన్‌బల్ లో ఉపరితల యురేనియం ఆనవాళ్లను గుర్తించినట్లు కేంద్రమంత్రి డా. జితేంద్ర సింగ్ తెలిపారు. హిమాచల్ ప్రదేశ్‌లో అటామిక్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు అటామిక్ ఎనర్జీ కమిషన్ ఎలాంటి అధ్యయనం చేయలేదని ఆయన స్పష్టం చేశారు.

అణు ఇంధన విభాగం చిన్న మాడ్యులర్ రియాక్టర్ల రంగంలో ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలు, ఇటీవలి ధోరణులను గమనిస్తోందని డా. జితేంద్ర సింగ్ రాజ్యసభలో సమాధానం ఇచ్చారు. వివిధ దేశాలు, విదేశీ ఆధారిత విక్రేతలు ప్రచురించిన చిన్న మాడ్యులర్ రియాక్టర్ల వివిధ సాంకేతికతలు, నమూనాల సాంకేతిక వివరాల సేకరణ కోసం అధ్యయనం చేస్తున్నప్పటికీ, విదేశీ విక్రేతలు/ దేశాలతో కలిసి పనిచేసే ప్రతిపాదన ప్రస్తుతం పరిశీలనలో లేదు. చిన్న మాడ్యులర్ రియాక్టర్ ఉత్పత్తికి ప్రస్తుతం ఏ ప్రైవేటు సంస్థ ఆసక్తి చూపలేదని ఆయన తెలిపారు. అయితే, కొన్ని ప్రైవేట్ సంస్థలు చిన్న రియాక్టర్లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు ఆయన తెలిపారు.

చిన్న మాడ్యులర్ రియాక్టర్ రంగంలో సహకారంతో పాటు శాంతియుత ప్రయోజనాల కోసం అణు ఇంధనాన్ని ఉపయోగించే రంగంలో సహకారాన్ని విస్తరించడానికి భారత ప్రభుత్వం, రష్యా ప్రభుత్వం ఆసక్తి చూపుతున్నాయని కేంద్రమంత్రి డా. జితేంద్ర సింగ్ తెలిపారు.

ఉద్యోగులపై అనుమానాలున్నాయి- సిసోడియా

అమరావతి, జులై 25:మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైళ్ల దహనంతో.. రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. తమ భూముల పరిస్థితిని తెలుసుకునేందుకు.. అదే విధంగా తమ భూముల కబ్జాపై ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందని డివిజన్ పరిధిలోని రైతులు అధికారులకు తమ వ్యథలను వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లాలో భూ కబ్జాలు, భూసమస్యలపై బాధితుల నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణ కార్యక్రమం గురువారంతో ముగిసినప్పటికీ ఈ విషయం తెలియని పలువురు బాధితులు శుక్రవారం ఉదయం నుంచి మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని పడిగాపులు కాశారు. పోలీసులు బాధితులను అనుమతించకపోవడంతో వారంతా గేటు వద్దనే వేచి ఉన్నారు.

సిసోడియా కారు అడ్డగింత

అదే సమయంలో కార్యాలయం నుంచి విజయవాడ బయల్దేరిన సిసోదియా కారును ఆపాలంటూ బాధితులు అడ్డుగా వెళ్లారు. దీంతో ఆయన కారు నుంచి దిగి బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం సిసోదియా మాట్లాడుతూ గురువారం ఒక్కరోజే 400 వరకు అర్జీలు వచ్చాయని.. శుక్రవారం 15 నుంచి 20 వరకు అందినట్లు తెలిపారు. వీటన్నింటిని పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. సబ్‌కలెక్టర్ కార్యాలయ దహనం, భూకబ్జాలపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని ఆయన చెప్పారు.

అనుమానితులపై సీఐడీ ఫోకస్

మరోవైపు సబ్‌కలెక్టర్ కార్యాయం దహనం ఘటనపై విచారణ కొనసాగుతోంది. పలువురు అనుమానితులను సీఐడీ, పోలీసులు విచారిస్తున్నారు. ట్రాన్స్‌కో సిబ్బందిని పిలిపించి ఆరా తీస్తున్నారు.. డీఎస్పీ కార్యాలయంలో సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నిన్న దీనిపై సమీక్ష నిర్వహించారు. నేడు కూడా వివిధ శాఖ అధికారులతో మాట్లాడారు. అనతరం ఆయన విజయవాడ బయల్దేరి వెళ్లారు. ఆర్డీవో హరిప్రసాద్, పూర్వ ఆర్డీవో మురళి, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ్, వీఆర్ఏ రమణయ్యగత అయిదు రోజులుగా పోలీసుల అదుపులోనే ఉన్నారు. రెవెన్యూ సిబ్బంది, అనుమానితుల కాల్ డేటాను సీఐడీ పోలీసులు పరిశీలిస్తున్నారు.

ఉద్యోగాలపై అనుమానాలు..

మదనపల్లెలో ఫైళ్ల దగ్ధం ఘటనపై విచారణ కొనసాగుతోందని చెప్పారు సిసోడియా. మాధవరెడ్డి అనే వ్యక్తి ఇప్పటికే పరారీలో ఉన్నారని, మదనపల్లె ఘటనలో నాలుగు బృందాలు విచారణలో పాలుపంచుకుంటున్నాయని వివరించారు.

ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మదనపల్లె నుంచి విజయవాడ వెళుతూ రాయచోటిలోని అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ను సందర్శించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులతో సిసోడియా సమావేశమయ్యారు. రెవెన్యూ శాఖ రికార్డులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ, ఈ ఘటనలో ఏడుగురిని విచారిస్తున్నామని సిసోడియా వెల్లడించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదిక వస్తే అనేక వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ఘటన జరిగిన కార్యాలయంలో పనిచేసే కొందరు సిబ్బందిపై అనుమానం ఉందని తెలిపారు. త్వరలో శాఖాపరమైన చర్యలు చేపడతామని, కొందరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడే అవకాశాలున్నాయని, మరికొందరిని అరెస్ట్ చేసే అవకాశముందని స్పష్టం చేశారు.

మంటల్లో కాలిపోయిన రికార్డుల రికవరీకి అవకాశముందని సిసోడియా పేర్కొన్నారు. కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల్లో లావాదేవీల రికార్డులు పరిశీలించామని చెప్పారు. 20 ఏళ్ల తర్వాత డి-పట్టాలు ఫ్రీహోల్డ్ లోకి వెళ్లిపోతాయన్న భావనతోనే ఈ ఘటనకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు కలుగుతున్నాయని వివరించారు.

అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 2.16 లక్షల ఎకరాల భూమి ఫ్రీహోల్డ్ అయిందని, అందులో 4,400 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని అన్నారు. ఫ్రీహోల్డ్ పై ఆయా జిల్లాల కలెక్టర్లు విచారణ చేపట్టారని సిసోడియా తెలిపారు.

2031-32 నాటికి భారతదేశ అణు విద్యుత్ సామర్థ్యం మూడు రెట్లు పెరుగుతుంది: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జులై 25 :2031-32 నాటికి భారతదేశ అణు విద్యుత్ సామర్థ్యం మూడు రెట్లు పెరుగుతుంది. "ప్రస్తుత అణు విద్యుత్ సామర్థ్యం 2031-32 నాటికి 8180 మెగావాట్ల నుండి 22480 మెగావాట్ల కు పెరుగుతుంది" అని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ (స్వతంత్ర ఛార్జ్) సైన్స్ అండ్ టెక్నాలజీ, మినిస్టర్ ఆఫ్ స్టేట్ (స్వతంత్ర ఛార్జ్) ఎర్త్ సైన్సెస్ ఎం ఓ ఎస్ పర్సనల్, పబ్లిక్ గ్రివెన్సెస్ అండ్ పెన్షన్స్, రాజ్య సభలో ఓ ప్రశ్నకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

2070 నాటికి నెట్ జీరో ట్రాన్సిషన్ కోసం భారతదేశ విద్యుత్ శక్తి పరివర్తనను హైలైట్ చేస్తూ, , "వివిధ అధ్యయనాలు 2047 నాటికి 1 లక్ష మెగావాట్ల జాతీయ అణు సామర్థ్యం అవసరం అని అంచనా వేసాయి, ఆ అధ్యయనాల సిఫార్సులను భవిష్యత్తులో అమలుచేయడానికి సానుకూలంగా పరిగణనలోనికి తీసుకుంటున్నాము." అని డాక్టర్ జితేంద్ర సింగ్‌అన్నారు.

అణుశక్తి సామర్థ్యం పెంపు విషయంపై సమాధానమిస్తూ మంత్రి డాక్టర్. సింగ్, గత 10 సంవత్సరాల లో భారతదేశం అణుశక్తి సామర్థ్యం 70 శాతం కంటే ఎక్కువగా పెరిగిందని తెలిపారు. 2013-14లో 4,780 మెగావాట్ల నుండి 2023-24లో 8,180 మెగావాట్లకు చేరుకుంది. అణుశక్తి ప్లాంట్ల నుండి వార్షిక విద్యుత్ ఉత్పత్తి 2013-14లో 34,228 కోట్ల యూనిట్ల నుండి 2023-24లో 47,971 కోట్ల యూనిట్లకు పెరిగిందని తెలిపారు.

దేశంలో ప్రస్తుతం 24 అణు విద్యుత్ రియాక్టర్లలు 8,180 మెగావాట్ల అణుశక్తి సామర్థ్యం తో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్) కి చెందిన 21 రియాక్టర్లు మొత్తం 15300 మెగావాట్ల సామర్థ్యంతో వివిధ దశల్లో అమలులో ఉన్నాయి.భారతీయ నభికియ విద్యుత్ నిగమ్ లిమిటెడ్ (భావిని) కి చెందిన తొమ్మిది (09) రియాక్టర్లు ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ తో సహా మొత్తం 7300 ఎం డబ్ల్యూ సామర్థ్యంతో నిర్మాణంలో ఉన్నాయి, 8000 ఎం డబ్ల్యూ సామర్థ్యంతో పన్నెండు (12) రియాక్టర్లు ళ5000 ఎం డబ్ల్యూ 2 ఎం డబ్ల్యూ ట్విన్ యూనిట్ ఆఫ్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్స్ (ఎఫ్ బి ఆర్) భవినిరి ప్రాజెక్ట్ ముందస్తు కార్యకలాపాలలో ఉన్నాయని డాక్టర్. సింగ్ వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి.. జాయింట్ కలెక్టర్

-సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి

-జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఫర్మాన్ అహ్మద్ ఖాన్

శ్రీకాకుళం, జులై 26: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వారి సూచనలతో జిల్లా అభివృద్ధిలో ముందుండేలా నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రతి వారం డివిజన్, మండలం స్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు.

జిల్లాలో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. నూతన జాయింట్ కలెక్టర్ గా ఫర్మాన్ అహ్మద్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

జాయింట్ కలెక్టర్ కు అధికారులు, ప్రముఖుల శుభాకాంక్షలు..

జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కు జిల్లా అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తన ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి సీ హెచ్ రంగయ్య, పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి భరత్ నాయక్, ఎల్డిఎం సూర్య కిరణ్, పి.డి, డిఆర్ఐ కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, డీఎస్ఓ శాంతిశ్రీ, జిల్లా ఉద్యాన అధికారి ఆర్ వి ప్రసాద రావు, డి.డి ఫిషరీస్ శ్రీనివాస్, డిఐపిఆర్ఓ కె చెన్నకేశవ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాలమాన్ సింగ్, డివిజనల్ పిఆర్ఓఎన్ రాజు, రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు, కలెక్టరేట్ ఏవో, ఇతర విభాగాల సూపరింటెండెంట్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది జాయింట్ కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రచయితల వేదిక
పెద్దపల్లి
డా. కాలువ మల్లయ్య పుస్తకాలు
జీవితమంటే ఏమిటి?
శుభాశంసలు
పుట్టిన రోజు పండుగే
ఆవిష్కరణ సభ
తేదీ: 27 జులై, 2024, సాయంత్రం 6గం.లకు
వేదిక: గాయత్రి హైస్కూల్, అమర్ నగర్, పెద్దపల్లి.
******
సభాధ్యక్షులు:
జీగురు రవీందర్ అధ్యక్షులు, తెరవే పెద్దపల్లి.
ముఖ్య అతిథి:
జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్.
అదనపు పాలనాధికారి పెద్దపల్లి జిల్లా.
గౌరవ అతిథులు:
బొడ్డుల గంగయ్య, ఆర్డీవో పెద్దపల్లి.
బొడ్డుల లక్ష్మణ్, Ex ZPTC.
బూర్ల వేంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెరవే.
పుస్తక సమీక్ష
జినుకల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి, తెరవే పెద్దపల్లి.
ఆహ్వానం: బాలసాని కొమురయ్య
వందన సమర్పణ: దామరకుంట శంకరయ్య

ఆగస్టు 2 వరకు ప్రభుత్వానికి డెడ్ లైన్- కేటీఆర్

-కాళేశ్వరం పంపులు ఆన్ చేసి ప్రాజెక్టులు నింపాలి
-లేదంటే కేసీఆర్ ఆధ్వర్యంలో 50వేల మంది రైతులతో వచ్చి మేమే పంపులు ఆన్ చేస్తాం
-కేటీఆర్ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్టిమేటం
-కన్నెపల్లి పంప్ హౌస్, మేడిగడ్డను సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల బృందం

వరంగల్, జులై 26 :తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఆగస్టు 2 లోగా పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీరందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం, మాజీ ప్రజా ప్రజలతో కలిసి శుక్రవారం కాళేశ్వరం కన్నెపల్లి, మేడిగడ్డను సందర్శించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ? ఈ ఆగస్టు 2లోపు కన్నెపెల్లి లక్ష్మీ పంప్ హౌస్ లోని పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీరందించకపోతే తెలంగాణ రాష్ట్రం మొత్తంలో 50వేల మంది రైతులతో కలిసి ప్రాజెక్టు వద్దకు వెళ్లి మేమే పంపులు ఆన్ చేసి రైతులకు నీరందేలా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు నినందించకుండా రైతులపై కక్ష సాధింపు చర్యకు పాల్పడుతున్నారని మండిపడారు. పగా ప్రతీకారం ఉంటే కేసీఆర్ తో చూసుకోవాలని, కానీ అమాయకులైన రైతుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారని ప్రశ్నించారు. బ్రహ్మాండమైన ప్రాజెక్టు నిర్మించి ఇస్తే వాటిని ఉపయోగించుకోకుండా లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు.

గంజాయి తాగేవారు తస్మాత్ జాగ్రత్త.. ఎస్పీ అఖిల్ మహాజన్

- టెస్టింగ్ కిట్లు వచ్చాయి
-డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో తరచు తనిఖీలు
-జిల్లాలో 8 మంది పై కేసు నమోదు
-రాజన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జులై 26: గంజాయి తాగే వారిని పట్టుకునేందుకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని, ఇకపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి టెస్ట్ నిర్వహించి వాటికి బానిపై తాగే వారిని పట్టుకోవడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ, సిరిసిల్ల టౌన్ సి.ఐలతో కలసి గంజాయి కిట్లను ఆవిష్కరిం చారు. జిల్లాలో గంజాయి కిట్ల సహాయంతో పరీక్షలు నిర్వహించి గంజాయి సేవించిన వారితో పాటు వారికి సరఫరా చేసిన 8మందిపై కేసులు నమోదు చేసి 390 గ్రాముల గంజాయి , 5 గంజాయి సిగరెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్నారు - ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు - జగన్

-ఎన్నికల హామీలు నెరవేర్చలేక తంటాలు
-శ్వేత పత్రాలతో జనాన్ని మభ్యపెడుతున్నారు
-రాష్ట్రం ఎటు పోతుందో ఆలోచించండి
-పోలీసులు ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్నారు
-అప్పుల పేరిట అన్నీ అబద్ధాలే
-అత్యధిక అప్పులు చేసింది చంద్రబాబే
-ఆర్థిక స్థితిపై గవర్నర్‌కు వివరిస్తాం
-మీడియాతో వైసీపీ అధినేత జగన్

అమరావతి, జులై 26:ఎన్నికల హామీలను అమలు చేయలేని స్థితిలో.. బడ్జెట్ ప్రవేశ పెట్టకుండా చంద్రబాబు నాయుడు కాలయాపన చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఎక్కడ ఎన్నికల హామీలు అమలు చేయాల్సి వస్తుందో అని చంద్రబాబు భయపడుతున్నారని విమర్శించారు. ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకు ప్రత్యర్థులను బెదిరిస్తున్నారని, ఇందులో మీడియాను కూడా వాడుకుంటున్నారని జగన్ ధ్వజమెత్తారు. తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు అంటేనే వంచన, గోబెల్స్ ప్రచారం. ఎన్టీఆర్కు వెన్నుపోటు పొడవడం నుంచి ప్రజల్ని మోసం చేయడం వరకూ అన్నింటా ఇదే జరుగుతోందన్నారు. ఇప్పుడు రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉందని చంద్రబాబుగ్యాంగ్ ప్రచారం చేస్తోందని, రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయ్యింది. అందుకే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదని చంద్రబాబు తప్పించుకుంటున్నారని జగన్ఎద్దేవచేశారు.

అప్పులు రూ.5.18 లక్షల కోట్లు

ఎన్నికల సమయంలో 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని చెబుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారని . ఇప్పుడు అధికారం వచ్చాక అది అప్పులెన్నో చూపించటానికి పడరాని పాట్లు పడుతున్నారని జగన్వివరించారు. గవర్నర్ ప్రసంగం వరకు వచ్చే సరికి రూ 10 లక్షల కోట్ల అప్పు చూపించారని, ఇప్పుడు . శ్వేత పత్రాలతో మభ్య పెట్టే యత్నం చేస్తున్నారని, నిజానికి కాగ్, స్టేట్ బడ్జెట్ ప్రకారం గమనిస్తే ఈ ఏడాది జూన్ వరకూ, అదీ చంద్రబాబు ప్రభుత్వం వచ్చేంత దాకా చూస్తే అప్పు రూ 5.18 లక్షల కోట్లు ఉందని మాజీ సీఎం జగన్వివరించారు. చంద్రబాబు హయాంలో 21.63 శాతం అప్పు చేశారు, వైసీపీ హయాంలో 12.9 శాతం మాత్రమే అప్పు చేశామని జగన్వివరించారు. మా ప్రభుత్వ పని తీరును . కేంద్ర ఎకనామిక్ సర్వే మెచ్చుకుంది , బడ్జెట్లోనూ ఈ లెక్కలన్నీ చెప్పాల్సి వస్తుందనే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదని, పైగా . 14 లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పడం ధర్మమా?అని జగన్ప్రశ్నించారు.

రాష్ట్రం ఎటు పోతోంది..

రాష్ట్రం ఎటు వైపు వెళ్తుందో అందరూ ఆలోచించాలని మాజీ సీఎం జగన్ పిలుపునిచ్చారు. గత 52 రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, ఆస్తులు ధ్వంసం చూస్తుంటే పురోగతి వైపు వెళ్తుందా?.. రివర్స్‌లో వెళ్తోందా అనే అనుమానం కలుగుతుందన్నారు. ప్రశ్నించే వాళ్లు లేకుండా ఉండేలా పాలన సాగుతోందని ఆరోపించారు. విధ్వంస పాలన కొనసాగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. చట్టాన్ని, న్యాయాన్ని పట్టించుకోవటం లేదని, వినుకొండ హత్య కేసులో పోలీసులు పాలకులకు కొమ్ము కాశారని ఆరోపించారు. బడ్జెట్ కూడా పెట్టలేని అధ్వానమైన స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఏడు నెలల ఓటాన్ బడ్జెట్ పెడుతోంది. పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టే ధైర్యం లేంటే ఎంతటి దారుణమైన పాలనో అర్థం చేసుకోవాలన్నారు. పూర్తి బడ్జెట్ పెడితే చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలు ఏమైతే ఇచ్చారో వాటికి కేటాయింపులు చూపించాల్సిన అవసరం వస్తుందని, అందుకే ఆ పని చేయడం లేదని జగన్విమర్శించారు.

వినుకొండ హత్యను దారి మళ్లించారు

మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటనపై వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ, వినుకొండలో రషీద్ అనే దారుణంగా హత్య చేశారని, అందులో నిందితుడు టీడీపీ నాయకులకు సన్నిహితుడని, . కానీ వారిపై కేసులు పెట్టలేదన్నారు. ఎమ్మెల్యే బంధువులపై కానీ, ఇతరులపై కేసులు లేవని, వీటిపై ప్రశ్నిస్తుంటే ప్రజలను దారి మళ్లించటానికి మదనపల్లిలో ఘటన తెరమీదకు తెచ్చారని జగన్ ఆరోపించారు. సీఎం రెండుసార్లు రివ్యూ చేశారని, . డీజీపీని ప్రత్యేక హెలికాప్టర్‌లో పంపించి హడావుడి చేశారని, పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిపై ఆరోపించారని జగన్ వివరించారు. అక్కడ అగ్ని ప్రమాదం జరిగితే ఫైల్స్ ఆన్‌లైన్ లో ఉంటాయి కదా? అని ప్రశ్నించారు.

ఇంత హడావుడి దేనికి..

ఇంత హడావుడి దేనికి అని జగన్ నిలదీశారు. ఇన్నిసార్లు గెలుస్తున్నారంటే వాళ్లకు ప్రజల్లో మంచి పేరు ఉందనే కదా అర్థమన్నారు. నియోజకవర్గంలో తిరగకుండా చేస్తూ వాళ్లపైనే తిరిగి కేసులు పెడుతున్నారని, 'మచ్చుమర్రిలో బాలికను వెతకడానికి చంద్రబాబుకు మనసు రాదు , కానీ డీజీపీకి ప్రత్యేక హెలికాప్టర్ ఇచ్చి మదనపల్లి పంపిచారని ఆరోపించారు. మచ్చుమర్రి కేసులో నిందితుడిని లాకప్‌డెత్ చేశారని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో పోలీసులపై చర్యలు తీసుకున్నారని జగన్ వివరించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. తమ హయాంలో దిశా యాప్ ద్వారా మహిళలకు రక్షణ ఉండేదన్నారు. తమకు ఎక్కడ పేరు వస్తుందో అని దిశాను పక్కన పడేశారన్నారు.

మద్యం కుంభకోణంలో జగన్‌ను వదిలేది లేదు... మంత్రి కొల్లు

అమరావతి, జులై 26:జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన రాష్ట్రంలోని మద్యం కుంభకోణంలోని ప్రతి కోణాన్నీ బయటపెడతామని గనులు, భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ గత ఐదేళ్ల పాలనలో మద్యం డిస్టిలరీల కేటాయింపు నుండి అమ్మకాల వరకు అనేక చోట్ల అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. మద్యం అమ్మకాల్లో జరిగిన అక్రమాలపై ఇప్పటికే శ్వేత పత్రం ద్వారా బయటపెట్టామన్నారు. మద్యం ప్రియుల బలహీనతను ఆసరాగా చేసుకుని కల్తీ మద్యాన్ని వారి నెత్తిన రుద్దారన్నారు. అప్పట వరకు అందుబాటులో ఉన్న బ్రాండ్లను తొలగించి పిచ్చి బ్రాండ్లుతెచ్చారు. వాటిని తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కిడ్నీ, లివర్ సమస్యలతో వేలాది మంది ఆస్పత్రుల్లో చేరారు.

బీర్ అమ్మకాలు తగ్గించి గంజాయి అమ్మకాలు పెంచారు

మరోవైపు బీర్ అమ్మకాలను సైతం దెబ్బతీశారన్నారు. యునైటెడ్ బేవరేజెస్, హరిక్లోస్ బేవరీస్, ఎస్ఆర్‌జే బేవరేజెస్ లాంటి సమస్థల్ని పూర్తిగా మూయించేశారు. బీర్ ధరల్ని పెంచి, అమ్మకాలను తగ్గించారు. అదే సమయంలో గంజాయిని రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చి యువత జీవితాలను ఛిద్రం చేశారు. ప్రతి కిల్లీ కొట్టులో కూడా గంజాయి సరఫరా చేసి యువత జీవితాలను నాశనం చేసి, వారి కుటుంబాలను రోడ్డున పడేసి, నేరాల పెరుగుదలకు కారణమయ్యారు.

కల్తీ సారాతో ప్రజల ప్రాణాలు తీశారు

గత ప్రభుత్వ హయాంలో ఉండే డిస్టిలరీలన్నింటినీ కబ్జా చేసి కల్తీ బ్రాండ్లు తీసుకొచ్చారు. వారు చెప్పిన బ్రాండ్లను త్రమే ప్రభుత్వ దుకాణాల్లో అమ్మేలా ఆదేశాలిచ్చారు. ప్రతిపక్ష నేతగా మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తానని చెప్పిన జగన్ రెడ్డి.. అధికారంలోకి వచ్చాక తన జేబులు నింపుకోవడం కోసం దశల వారీ నిషేధం అంటూ తానే మద్యం అమ్మకాలు చేపట్టారు. రేట్లు పెంచితే మద్యం తాగడం తగ్గిస్తామని చెప్పి కొత్త డ్రామాకు తెరలేపారు. ధరలు పెరగడంతో ప్రజలు ప్రత్యామ్నాయంగా నాటు సారా, గంజాయి వైపు వెళ్లి ప్రాణాలు కోల్పోయారు. జంగారెడ్డి గూడెంలో కల్తీ సారా తాగి 20 మంది ప్రాణాలొదిలారు. ఈ మరణాలకు కారణం జగన్ రెడ్డే. ఈ ఘటనలన్నింటిపై విచారణ జరిపిస్తాం. వ్యవస్థల్ని నాశనం చేసేలా తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని కూడా సమీక్షిస్తాం. కిల్లీ కొట్టులో కూడా డిజిటల్ పేమెంట్స్ ఉంటాయి. కానీ వేల కోట్ల వ్యాపారం జరిగే మద్యంలో మాత్రం డిజిటల్ పేమెంట్స్ లేకుండా దాదాపు రూ.90 వేల కోట్ల లావాదేవీలు జరిగాయి. జగన్ రెడ్డి తన జేబులు నింపుకోవడం కోసం వేల మంది ప్రాణాలు తీశాడని ధ్వజమెత్తారు.

జగన్ రెడ్డి మద్యం దందాపై సమగ్ర విచారణ చేయిస్తాం

జగన్ రెడ్డి పాలనలో జరిన మద్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేయించబోతున్నాం. సీబీ సీఐడీ ద్వారా ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తాం. అవసరమైతే ఈడీ విచారణకు కూడా ఆదేశిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఏపీలో అమలు చేసిన పిచ్చి మద్యం బ్రాండ్ల కారణంగా తెలంగాణ ఆదాయం గత ఐదేళ్లలో రూ.42 వేలు ఏపీ కంటే ఎక్కువ ఉంది. కారణం ఇక్కడ కల్తీ బ్రాండ్లు ఉండగా అక్కడ మెరుగైన బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. ఐదేళ్లలో దాదాపు రూ.19 వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించాం. త్వరలోనే సమగ్ర విచారణతో మొత్తం అక్రమాలను బయట పెడతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. త్వరలోనే మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసి చూపిస్తామని గనులు, భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు.

జగన్ ఎవరి సొమ్మును వదల్లేదు.. ఏ శాఖ నిధులను మిగల్చలేదు.. చంద్రబాబు

-ఆర్థిక వ్యవస్థ విధ్వంసం.
-అందుకే ఆదాయం కోల్పోయాం ఏపీలో పట్టణాలు తక్కువ
-సేవారంగం తరలిపోయింది
-అప్పుల కుప్పలు పెరిగాయి
-అన్నిటికీ పోలవరమే దిక్కు
-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌గా అమరావతిని అభివృద్ధి చేస్తాం
-అసెంబ్లీలో ఆర్థిక శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు

అమరావతి, జులై 26:అయిదేళ్ల వైసీపీ పాలన ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని, ఆర్థిక అవకతకలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు వచ్చాయని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితిపై, వైసీపీ హయాంలో ఆర్థిక అవకతవకలపై అసెంబ్లీలో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. సరైన విధానం లేకుండా రాష్ట్ర విభజన జరగడంతో.. రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు వచ్చాయన్నారు. రాజధానిగా హైదరాబాద్ ను కోల్పోవడంతో.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఏపీలో పట్టణ ప్రాంతాలు తక్కువగా ఉండటంతో ఆదాయం చాలా తక్కువగా ఉంటుందని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రానికి 46 శాతం ఆదాయం మాత్రమే వచ్చిందన్నారు. 52 శాతం జనాభా ఉన్న ఏపీకి 46 శాతం ఆదాయం వస్తే..42 శాతం జనాభా ఉన్న తెలంగాణకు 54 శాతం ఆదాయం వస్తోందన్నారు. కృష్ణపట్నం పోర్టు ఏపీలో ఉంటే.. దాని రిజిస్ట్రేషన్ ఆఫీస్ హైదరాబాద్ లో ఉందన్నారు.

ఎపికి అప్పులే మిగిలాయి..

కంపెనీలు, ఆస్తులన్నీ హైదరాబాద్ లో ఉంటే.. అప్పులు ఏపీకి మిగిలాయని, పునర్విభజన చట్టంలో ఉన్న షెడ్యూల్ 9,10 సమస్యలు పరిష్కారం కాలేదని శ్వేతపత్రంలో పేర్కొన్నారు. విభజనలో సేవా రంగం తెలంగాణకు వెళ్తే.. ఏపీకి వ్యవసాయం వచ్చిందని, రాష్ట్రంలో సేవల రంగం అభివృద్ధి చెందితే.. అంతా అభివృద్ధి జరుగుతుందన్నారు. వ్యవసాయం ఎక్కువగా ఉన్న ఏ ప్రభుత్వానికైనా ఆదాయం తక్కువగానే ఉంటుందని తెలిపారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులను వినియోగించుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైందని చంద్రబాబు విమర్శించారు.

ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

2019? -24 మధ్య రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, పన్నులను విపరీతంగా పెంచేశారని, చివరికి చెత్తపై కూడా పన్ను వేశారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో జీఎస్ డీపీ రూ.6.94 లక్షల కోట్లు తగ్గిందన్నారు. తమది ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన ప్రభుత్వమని, ఇస్తామని చెప్పిన పెన్షన్ ను సకాలంలో అందజేశామని తెలిపారు. 2014..-19 లో రాష్ట్రం అభివృద్ధి దిశగా పనిచేస్తే.. 2019..-24 మధ్య రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందన్నారు.

పోలవరం పూర్తయితే సాగునీటి అవసరాలు పూర్తిగా తీరుతాయని చంద్రబాబు అన్నారు. ఇక ప్రజా అవసరాలకు పట్టిసీమను తెచ్చామని తెలిపారు. రూ.1667 కోట్లు ఖర్చు చేశాం. పట్టిసీమతో రూ.44వేల కోట్ల ఆదాయం సమకూరిందని సీఎం చంద్రబాబు వివరించారు. కానీ అప్పటి ప్రభుత్వం అయిదేళ్లపాటు పట్టిసీమను ఆపరేట్ చేయలేదని తెలిపారు." గోదావరి ఉన్నంత వరకూ ఈ ప్రాంతానికి నీటి ఎద్దడి రాకూడదు. కానీ ఆ పరిస్థితి కూడా తెచ్చిన వ్యక్తి నాటి పాలకుడు. పోలవరానికి 15,364 కోట్లు ఖర్చు చేశాం. అదే టీడీపీ అధికారంలో కొనసాగి ఉంటే ఈపాటికే ప్రాజెక్టు ప్రారంభమయ్యేది. కేంద్రం వేసిన ఎక్సపర్ట్ కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా సమాంతరంగా కొత్త డయాఫ్రాం వాల్ నిర్మించాలని అత్యవసర కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నాం. దీంతో రూ.990 కోట్లు దీనికోసం ఖర్చే చేయాల్సి వస్తోంది" అని చంద్రబాబు అన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గా మారుస్తాం

అమరావతిలో ఉండే మొదటి అక్షరం ఏ..చివరి అక్షరం ఐ అని.. అమరావతిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నగరంగా తీర్చిదిద్ది పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని తెలిపారు. యావత్ ప్రపంచమంతా అమరావతి గురించి చర్చించే రోజు వస్తుందని పేర్కొన్నారు. 2014..-18 మధ్యకాలంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను తెచ్చామని వివించారు. 16 లక్షల కోట్ల రూపాయలకు ఎంఓయూలను కుదుర్చుకున్నామని, రూ.5 లక్షల కోట్లతో పరిశ్రమలు పనులు కూడా ప్రారంభించాయని తెలిపారు.

'అమ్మ పేరిట ఒక మొక్క' పేరిట ధన్‌బాద్‌లోని బిసిసిఎల్‌లో మొక్కలు నాటే కార్యక్రమం-2024కు బొగ్గుశాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి శ్రీకారం

న్యూఢిల్లీ, జులై 26 : ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'అమ్మ పేరిట ఒక మొక్క' నినాదంతో చేపట్టిన దార్శనిక ఉద్యమంలో భాగంగా కేంద్ర బొగ్గు-గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఇవాళ (25.07.2024) ధన్‌బాద్‌లోని భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బిసిసిఎల్- కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ) ప్రాంగణంలో 'మొక్కలు నాటే కార్యక్రమం (విఎ)-2024'ను ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లోని 47 జిల్లాల పరిధిలోగల దాదాపు 300 బొగ్గు/లిగ్నైట్ క్షేత్రాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఏకకాలంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో 'విఎ-2024'లో భాగంగా బొగ్గు మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ రంగ బొగ్గు/లిగ్నైట్ సంస్థలు వివిధ క్షేత్రాల్లో దాదాపు 10 లక్షల మొక్కలు నాటడం-పంపిణీలో పాలుపంచుకోవడాన్ని మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. కాగా, ధన్‌బాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ శ్రీ దులు మహతో, బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అమృత్ లాల్ మీనా, కోల్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ సహా బొగ్గు కంపెనీల సీనియర్ అధికారులు తదితరులు కూడా పాల్గొన్నారు.

దేశీయ ఇంధన అవసరాలు తీర్చే దిశగా ప్రభుత్వరంగ బొగ్గు/లిగ్నైట్ సంస్థలు బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచాయి. దీంతోపాటు వివిధ ఇతర కార్యక్రమాల ద్వారా పర్యావరణ సుస్థిరత్వంపైనా తమ నిబద్ధతను నిలకడగా చాటుకు ంటున్నాయి. ఈ మేరకు గడచిన ఐదేళ్లలో తమ పరిధిలోని బొగ్గు క్షేత్రాలు, పరిసరాల్లో 10,942 హెక్టార్ల మేర 2.40 కోట్ల మొక్కలు నాటాయి. తద్వారా వాతావరణ మార్పుల నుంచి ఉపశమనం, కర్బన ఉద్గారాల తగ్గింపు, భవిష్యత్తరాలకు ఆరోగ్యకర పర్యావరణ సృష్టి తదితర ఆదర్శాలపై సంపూర్ణ అంకితభావం ప్రదర్శించాయి. ఈ నేపథ్యంలో భారీస్థాయిన నిర్వహిస్తున్న ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని మన పర్యావరణ లక్ష్యాల సాధన దిశగా ఓ కీలక ముందడుగుగా పరిగణించవచ్చు. మరోవైపు రాబోయే ఐదేళ్లకుగాను ప్రభుత్వరంగ బొగ్గు సంస్థలు ప్రతిష్టాత్మక లక్ష్యనిర్దేశం చేసుకున్నాయి. ఇందులో భాగంగా మొత్తం 15,350 హెక్టార్లలో పచ్చదనం నింపాలని నిర్ణయించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోగా 2,600 హెక్టార్లలో మొక్కలు నాటాలని నిశ్చయించుకున్నాయి. ఇందుకోసం మియావాకీ పద్ధతి, విత్తన గోళాలు (సీడ్ బాల్స్), డ్రోన్ సాంకేతికత వంటి వినూత్న విధానాలను చేపడుతున్నాయి. అడవుల పునరుద్ధరణ సామర్థ్యం, ప్రభావం మెరుగుతోపాటు వనరుల సద్వినియోగానికి ఇవన్నీ దోహదం చేస్తాయి.

పర్యావరణ స్థిరత్వం-జీవావరణ పునరుద్ధరణ దిశగా ప్రభుత్వరంగ బొగ్గు/లిగ్నైట్ సంస్థల పయనంలో మొక్కలు నాటే కార్యక్రమం-2024 (వృక్షారోపణ్ అభియాన్) మరో కీలక మైలురాయిగా నిలుస్తుంది. విస్తృత అటవీకరణ, వినూత్న భూ పునరుద్ధరణ పద్ధతులతో బంజరు భూములను పచ్చదనంతో నింపడంలో ప్రభుత్వరంగ సంస్థల కృషి ప్రశంసనీయం. దేశంలో 2070 నాటికి నికరశూన్య ఉద్గార లక్ష్యం సాధించే దిశగా బొగ్గు మంత్రిత్వ శాఖ తనవంతు తోడ్పాటునిస్తోంది. ఈ మేరకు భారీస్థాయిలో మొక్కలు నాటడం ద్వారా కర్బన సంగ్రహణ ప్రదేశ సృష్టిపై దృష్టి సారించింది. దీనివల్ల సమాజ శ్రేయస్సు మెరుగు దిశగా గాలి, నీటి నాణ్యత కూడా మెరుగవుతుంది.

సాయినాధుని సేవలో ఎపి గవర్నర్

అమరావతి, జులై 26: ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ షిర్డీలోని సాయిబాబాను దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో షిర్డీ వెళ్లిన ఆయన బాబా సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం సాయి సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ గవర్నర్ కుటుంబానికి సాయిబాబా శాలువా, విగ్రహం, శ్రీసాయి సచ్చరిత్రను అందజేశారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్ గత రెండు రోజులుగా షిర్డీలో పర్యటిస్తున్నారు. కుటుంబ సమేతంగా షిర్డీ వెళ్లిన ఆయన సాయిబాబాను దర్శించుకున్నారు. బాబాకు షిరిడీ మాజే పంధర పూర్తి హారతి ఇచ్చి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాబా ధూప, దీప నైవేద్య కార్యక్రమంలో గవర్నర్? పాల్గొన్నారు. అనంతరం సాయినాథుని విగ్రహాన్ని గవర్నర్? భక్తి శ్రద్ధలతో నమస్కరించుకున్నారు. హారతి అనంతరం సాయిబాబా సమాధిని దర్శించుకున్నారు.

అంతకు ముందు బాబా ఆలయానికి చేరుకున్న ఆయనకు . ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాయిబాబా సమాధి దర్శనం చేసుకున్నారు. సాయి గురుస్థాన్, ద్వారకామాయిని కూడా గవర్నర్ సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సాయిబాబా మ్యూజియాన్ని కూడా గవర్నర్ తిలకించారు. సాయిబాబా తన జీవితకాలంలో ఉపయోగించిన వస్తువులన్నింటి గురించి షిర్డీ సంస్థ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సాయిబాబా అప్పట్లో ఉపయోగించిన వస్తువులను గవర్నర్ వీక్షించారు. సాయినాథుని దర్శనం పూర్తయ్యాక గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సాయి సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గోరక్ష్ గాడిల్కర్ గవర్నర్ కుటుంబానికి సాయిబాబా శాలువా, విగ్రహం, శ్రీసాయి సచ్చరిత్రను అందజేశారు.

ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గోరక్ష్ గాడిల్కర్‌తో గవర్నర్ సాయిబాబా సమాధి దర్శనం తన మనసుకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయనతో అన్నారు. నిత్యం లక్షలాది మంది భక్తులు సాయిబాబా దర్శనానికి షిర్డీకి వస్తుండటం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఎంతమంది భక్తులు వచ్చిన ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని ఆయన అన్నారు. ఆలయ ప్రాంగణమంతా ఎంతో అందంగా తీర్చిదిద్దారని గవర్నర్ అన్నారు. గవర్నర్‌తో పాటు సాయిబాబా సంస్థాన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి తుకారాం, సాయిబాబా సంస్థాన్ పబ్లిక్ రిలేషన్స్ హెడ్ తుషార్ షెల్కే, సాయి ఆలయ అధిపతి విష్ణు థోరట్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆహ్వానం
ఉదయ సాహితి, కరీంనగర్ జిల్లా
ప్రముఖ కవి, రచయిత, పాత్రికేయులు, ఉపాధ్యాయులు
శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య గారి
ఉద్యోగ విరమణ సందర్భంగా
అభినందన సభ
తేది : 28.07.2024 ఆదివారం ఉ॥ 10.00 గంటలకు
వేదిక : వాగేశ్వరి డిగ్రీ కళాశాల, గీతాభవన్ వెనుక, కరీంనగర్.
సభాధ్యక్షులు : శ్రీ ఎర్రం రాజారెడ్డి గారు, అధ్యక్షులు, ఉదయసాహితి, క

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అమరావతి, జులై 26: రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.

శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అనారోగ్యానికి గురైన బాధితులకు రూ.11 లక్షల 81వేల మంజూరైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.

ఈనందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలు మాట్లాడుతూ? తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు పేదలను ఆదుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని అన్నారు.

ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షణ పథకాలకు రూపకల్పన చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలిపారు

విద్యుత్ సబ్ స్టేషన్ లో పేలిన కెపాసిటర్ సెల్

ఖమ్మం, జులై 26 :కారేపల్లి మండల పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో గల కెపాసిటర్ సెల్ అతి వేడికి గురై శుక్రవారం మధ్యాహ్నం భారీ శబ్దంతో పేలిపోయింది. భారీగా మంటలు ఎగిసిపడి సబ్ స్టేషన్ ప్రాంతమంతా పొగ కమ్ముకుంది. అక్కడే ఉన్న ఏఈ విజయకుమార్, సిబ్బంది కలిసి వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేసి నీటితో కెపాసిటర్ లో లేచిన మంటలను ఎంతో శ్రమించి ఆర్పివేశారు.

దీంతో సబ్ స్టేషన్ లోని పెద్ద యంత్రాలకు మంటలు అంటుకోకుండా ఏఈ విజయకుమార్ ఆధ్వర్యంలోని సిబ్బంది స్పందించడంతో భారీ ప్రమాదం తప్పినట్లు అయ్యింది. సబ్ స్టేషన్ లో ఒకేసారి భారీ శబ్దంతో పేలుడు జరగడంతో కారేపల్లి క్రాస్ రోడ్డు వాసులు కొద్ది సేపు ఏం జరుగుతుందో తెలియక భయభ్రాంతులకు గురయ్యారు. కాలిపోయిన కెపాసిటర్ విలువ సుమారు 50వేలకు పైగా ఉంటుందని అంచనా.

2030 నాటికి పరిశ్రమ 50 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకోవాలి: శ్రీ గోయల్

న్యూఢిల్లీ, జులై 26 :కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ పియూష్ గోయల్ నిన్న న్యూ ఢిల్లీలో జరిగిన తోలు, పాద రక్షల పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమయ్యారు. 2030 నాటికి తోలు, పాద రక్షల పరిశ్రమను 50 బిలియన్ డాలర్లకు చేర్చడమే దృష్టిని లక్ష్యంగా పెట్టుకోవాలని మంత్రి వారికి సూచించారు.

స్వదేశీ, అంతర్జాతీయ బ్రాండ్స్ పాల్గొనేవిధంగా ప్రసిద్ధ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ భారీ అంతర్జాతీయ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు. అత్యుత్తమ మౌలిక వసతులతో డిజైన్ స్టూడియోను అభివృద్ధి చేసుకోవటానికి పరిశ్రమలో సమన్వయం అవసరం అని పిలుపునిచ్చారు.

నాణ్యత నియంత్రణ ఆదేశాల (క్యూ సి ఓలు) ప్రాముఖ్యతను శ్రీ గోయల్ వివరిస్తూ , వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులనందిచడంతో పాటు "మేక్ ఇన్ ఇండియా" బ్రాండ్ ను ప్రోత్సహించడానికి వీలుగా క్యూ సి ఓలు అమలుచేస్తే పరిశ్రమకి లబ్ధి చేకూరుతుందని అన్నారు. పరిశ్రమకి క్యూ సి ఓలపై ఉన్న ఆందోళనలను పరిష్కరించడానికి, క్యూ సి ఓ సర్టిఫికేషన్ ప్రక్రియను మరింత సులభంగా, సౌకర్యవంతంగా చేయడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.లఘు, చిన్న యూనిట్లను క్యూ సి ఓల పరిధి నుంచి ఇచ్చిన మినహాయింపు కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

వినియోగదారుల కోసం నాణ్యమైన పాద రక్షల కోసం, "మేక్ ఇన్ ఇండియా" బ్రాండ్ ను ప్రోత్సహించడానికి డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డి పి ఐ ఐ టి) 15.03.2024 తేది నుండి తోలు, పాద రక్షల విభాగానికి రెండు క్యూ సి ఓలను నోటిఫై చేసింది. ఇవి 01.08.2024 నుండి అమలులోకి వస్తాయి. తయారీదారులు 01.08.2024 కు ముందు వున్న పాత స్టాక్ ను వెల్లడించి , ఆ స్టాక్ ను 30.06.2025 లోపల అమ్ముకునే అవకాశం కల్పించారు. లఘు, చిన్న యూనిట్లు, ఎగుమతులకు ఉద్దేశించిన పాద రక్షల తయారీకోసం దిగుమతి చేసుకున్న సోల్స్ క్యూ సి ఓ పరిధిలోకి రావు.

1 ఆగస్టు 2024 నుండి అమలులోకి వచ్చే తోలు,పాద రక్షల రంగానికి క్యూ సి ఓల అమలు, ఇతర అంశాలు సమావేశంలో పరిశీలనకు వచ్చాయి.

సమావేశంలో ఫుట్ వేర్ డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్, కౌన్సిల్ అఫ్ లెథర్ ఎక్స్ పోర్ట్స్ (సి ఎల్ ఈ), సెంట్రల్ లెథర్ రీసెర్చ్ఇన్స్టిట్యూట్ (సి ఎల్ ఆర్ ఐ), నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్, ఇన్వెస్ట్ ఇండియా, బ్యూరో అఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, భారతీయ ఫుట్వేర్ కాంపనెంట్ తయారీదారుల సంఘం, భారతీయ రిటైలర్స్ అసోసియేషన్ (ఆర్ ఏ ఐ) ల నుంచి 120 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

పుమా, నైక్, అడిడాస్, రీబుక్, బాటా, స్కెచర్స్, లిబర్టీ, మెట్రో షూస్, రెడ్ టేప్, రిలయన్స్ తదితర ప్రముఖ కంపెనీల ప్రతినిధులు కూడా ఈ సమావేశం లో పాల్గొన్నారు.

భారతదేశంలో తోలు, పాద రక్షల పరిశ్రమ ఆర్థిక వృద్ధికి దోహదపడే ఒక చురుకైన రంగం. ఈ పరిశ్రమ భారతీయ సంప్రదాయంతో లోతైన మూలాలతో, సమయానుకూలమైనతతో, భవిష్యత్తు అవకాశాలపై దృష్టి పెట్టే ఈ హస్తకళ ఆధునిక సాంకేతికతతో సామరస్య సమ్మేళనానికి ఉదాహరణ.

అపారమైన ఉపాదులు, భారీ ఎగుమతి అవకాశాలతో, భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద పాద రక్షల తయారీదారుగా ప్రపంచ ఉత్పత్తిలో 10.7శాతం వాటాను కలిగి ఉంది. పరిశ్రమ సామర్థ్యం ప్రపంచ పోటీతత్వానికి ఇది ఒక సూచిక. ఈ రంగం భారతదేశ జి డి పి లో 2 శాతం వాటా తో 4.42 మిలియన్లమందికి ప్రత్యేకించి యువ, మహిళా కార్మికులకు ఉపాధి కల్పిస్తుంది, .

భారతదేశ పరిశ్రమ తోలు, సాడ్లరీ ఉ హార్నెస్, తోలు వస్త్రాలు, తోలు తొడుగులు, బ్యాగ్స్, ట్రంక్లు, ఇతర ఉపకరణాలు, తోలుపాద రక్షలు, తోలు రహిత పాద రక్షలు, పాద రక్షల భాగాల వంటి పలు ఉత్పత్తి విభాగాలలో ఉత్పత్తి, ఎగుమతి చేస్తుంది.

భారతీయ తోలు, పాద రక్షల అభివృద్ధి కార్యక్రమం (ఐ ఎఫ్ ఎల్ డి పి) పథకం కింద ప్రభుత్వం మౌలిక వసతులు అభివృద్ధి చేయడం, పర్యావరణ సమస్యలను పరిష్కరించడం, పెట్టుబడులు సులభతరం చేయడం, ఉపాధి అవకాశాలు సృష్టించడం, తోలు, పాద రక్షల రంగం లో ఉత్పత్తిని పెంచడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఈ చర్చా కార్యక్రమాన్ని ముగిస్తూ "మేక్ ఇన్ ఇండియా" , "ఆత్మ నిర్భర్ భారత్" లక్ష్యాలకు అనుగుణంగా క్యూ సి ఓల అమలును తోలు, పాద రక్షల పరిశ్రమ స్వాగతిస్తుందన్న ఆశా భావాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ పియూష్ గోయల్ వ్యాఖ్యానించారు. .

పాలిథిన్ బ్యాగులపై తప్పనిసరి నిషేధం

న్యూఢిల్లీ, జులై 26 :పర్యావరణ, అటవీ , వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 2021 ఆగస్టు 12 న ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సవరణ నిబంధనలు, 2021 ను నోటిఫై చేసింది, తక్కువ ఉపయోగం , అధిక చెత్త వేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నట్టు గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను 2022 జూలై 1 నుండి నిషేధించింది. నూట ఇరవై మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకాలు, వాడకంపై 2022 డిసెంబర్ 31 నుంచి నిషేధం విధించింది. 2021 సెప్టెంబర్ 30 నుంచి చదరపు మీటరుకు 60 గ్రాముల కంటే తక్కువ బరువున్న (జి ఎస్ ఎం) నాన్ వోవెన్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను నిషేధించారు. ఇంకా, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు 2016కి మించి, సవరించిన విధంగా,రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు / లేదా గుర్తించిన సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై పూర్తి లేదా పాక్షిక నిషేధానికి సంబంధించిన నిబంధనలను ప్రవేశపెట్టడానికి నోటిఫికేషన్లు / ఉత్తర్వులను జారీ చేశాయి. ఆ వివరాలు పట్టిక లో ఉన్నాయి.

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2016 అమలును బలోపేతం చేయడానికి , గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై నిషేధాన్ని అమలు చేయడానికి ఈ క్రింది చర్యలు తీసుకున్నారు.

గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలన, సమర్థవంతమైన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి/ అడ్మినిస్ట్రేటర్ అధ్యక్షతన మొత్తం 36 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశాయి. గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తొలగించడానికి సమన్వయ చర్యలు తీసుకోవడానికి, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2016ను సమర్థవంతంగా అమలు చేయడానికి మంత్రిత్వ శాఖ ఒక జాతీయ స్థాయి టాస్క్ ఫోర్స్ ను కూడా ఏర్పాటు చేసింది.

నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, నూట ఇరవై మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల తయారీకి ముడిసరుకు సరఫరా చేయవద్దని ఇప్పటికే ప్లాస్టిక్ ముడిసరుకు తయారీదారులకు పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 సెక్షన్ 5 కింద ఆదేశాలు జారీ అయ్యాయి.

గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధం , ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి -(ఎ) సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలును పర్యవేక్షించడానికి జాతీయ డ్యాష్ బోర్డు, (బి) సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై అంగీకారం కోసం సిపిసిబి మానిటరింగ్ మాడ్యూల్ , (సి) సిపిసిబి ఫిర్యాదుల పరిష్కార యాప్ అనే మూడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ లు పనిచేస్తున్నాయి

జూలై 2022 నుండి గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని అమలు చేయడానికి సిపిసిబి, ఎస్ పి ఎస్ బి లు / పిసిసిలు , స్థానిక అధికారులు దేశవ్యాప్తంగా ఎన్ ఫోర్స్ మెంట్ ప్రచారాలు చేపట్టారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఎన్ ఫోర్స్ మెంట్ క్యాంపెయిన్ల సందర్భంగా మొత్తం 853832 తనిఖీలు నిర్వహించారు. వీటిలో 344689 కేసుల్లో ఉల్లంఘనలను గుర్తించి సుమారు రూ.19,05,13,471/- జరిమానా విధించారు. , 19,49,535 కిలోల ప్లాస్టిక్ ను ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు.

పండ్లు, కూరగాయల మార్కెట్లు, హోల్ సేల్ మార్కెట్లు, స్థానిక మార్కెట్లు, పూల వ్యాపారులు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను తయారు చేసే యూనిట్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, నూట ఇరవై మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులపై నిషేధాన్ని అమలు చేయడానికి ఎన్ ఫోర్స్ మెంట్ డ్రైవ్. లు చేపట్టవలసిందిగా లు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కోరింది.

సైన్స్ అండ్ టెక్నాలజీ , బయోటెక్నాలజీ శాఖలు పథకం మార్గదర్శకాల ప్రకారం నిషేధిత సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాల కోసం పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇస్తాయి. సూక్ష్మ, చిన్న , మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ- ఎంఎస్ఎంఇ యూనిట్లకు మద్దతును అందించడానికి పథకాలను కలిగి ఉంది, వీటిలో గతంలో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీలో పాల్గొన్న అటువంటి యూనిట్లు ప్రత్యామ్నాయాలు / ఇతర ఉత్పత్తులకు మారడానికి కూడా మద్దతు లభిస్తుంది.

రుణ మాఫీ సరే.. వడ్డీ డబ్బులేవి.. రేవంత్ ను నిలదీసిన హరీశ్ రావు

-రుణ మాఫీ జాప్యంతో కొండలా పెరిగిన మిత్తి
-రైతులకు కొత్త సమస్యలు
-కొసరు కడితేనే రుణమాఫీ అంటూ బ్యాంకులు వేధింపులు
-ఆ సంగతి చూడమంటూ రేవంత్ కు హరీశ్ ట్విట్

హైదరాబాద్, జులై 26: తెలంగాణలో రైతుల రుణమాఫీ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ తొమ్మిదో తేదీన రుణమాఫీ చేస్తామని చెప్పి ఏడు నెలల కాలయాపన చేసిందన్నారు. దీంతో, రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఆయన ట్విట్ చేశారు. డిసెంబర్ తొమ్మిదో తేదీన రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారన్నారు. ఏడు నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని రేవంత్ దృష్టికి తెచ్చారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేదిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని రైతులు బాధపడుతున్నారని పేర్కొన్నారు.

ఇదుగో రైతుల ఇబ్బందుల చిట్టా ..

ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామని, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రేవంత్ ను కోరారు హరీశ్ . ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను, రూ.9వేలు మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. తనకు రైతులు పంపిన విజ్ఞప్తులను పరిశీలనకు పంపుతున్నానని, వాటిని వెంటనే పరిష్కరించాలని సిఎంను కోరారు

రైల్వే బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి..

నిజామాబాద్, జులై 26 : మాధవ నగర్ రైల్వే బ్రిడ్జి పనులు నత్త నడకన కొనసాగుతున్నాయని.. ఎంపీ అరవింద్ ప్రత్యేక చొరవ చూపి త్వరగా పూర్తయ్యేలా చూడాలని పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ అన్నారు.

శుక్రవారం తెలుగుదేశం నిజామాబాద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ మాట్లాడుతూ వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. జిల్లాలో వర్షాల కారణంగా గుంతలమయమైన రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

వాతావరణంలో మార్పుల దృష్ట్యా అంటువ్యాధులు బాగా పెరుగుతున్నాయని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. బడ్జెట్ లో షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తానని అనడం సంతోషకరమన్నారు. ఆగస్టు 15లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ ఖచ్చితంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షులు అంబిక సత్యనారాయణ, అర్బన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెడ గంగాధర్, జనరల్ సెక్రెటరీ శంకర్ ముదిరాజ్, బొబ్బ నరసింహ రావు, లవంగా రాజు, షేక్ ఫెరోజ్, స్వామి, నాగేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చౌకబారు విమర్శలు మానుకోవాలి.. ఎమ్మెల్యే వంశీకృష్ణ

-7 లక్షల 71 వేల కోట్ల అప్పుతో తెలంగాణను అధోగతి పట్టించిన కేసీఆర్
-ప్రజలను వంచించి మొండిచేయి చూపిన మాజీ సీఎం కేసీఆర్
-కేసీఆర్ హామీల అమలుపై సవాల్ విసిరిన ఎమ్మెల్యే వంశీకృష్ణ
-అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
-ఒకేసారి లక్ష ఉద్యోగాలు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్
-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

మహబూబ్‌నగర్, జులై 26 : తెలంగాణ ప్రజల్ని మాయ మాటలతో వంచించి వారికి మొండిచేయి చూపిన కేసీఆర్ నేటి బడ్జెట్‌ను ఒట్టి గ్యాస్, ట్రాస్ అని ఎద్దేవా చేయడం తగదని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ ప్రజా భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన విమర్శలపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ మాట్లాడుతూ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ అన్నదాతలకు ఆలంబనగా నిలుస్తూ ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నూటికి నూరు శాతం రైతు పక్షపాత బడ్జెట్ అని, 2 లక్షల 91 వేల 159 వందల కోట్లతో ప్రవేశపెట్టిన 2024 వార్షిక బడ్జెట్‌లో రైతాంగానికి 47.8 శాతం అనగా 72వేల 659 కోట్లు కేటాయిస్తూ రైతులకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.

విద్య, వైద్యం, నీటి పారుదల, పరిశ్రమలు, శిశు సంక్షేమానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యతనిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి లాంటి అన్ని రంగాలను, అన్ని వర్గాలను సమతుల్యం చేస్తూ బడ్జెట్‌ను కాంగ్రేసు పార్టీ నిరుపేదల ప్రభుత్వమని చెప్పడానికి ఇంతకంటే నిదర్శన మేమి కావాలన్నారు. జై జవాన్, జై కిషాన్ నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సార్థకతం చేశారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణాలో వాటిని నెరవేర్చేందుకు నల్లమల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, ఒకేసారి లక్ష ఉద్యోగాలు ఇచ్చి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. మాజీ ముఖ్యమంత్రి తన 10 సంవత్సరాల తన పాలనలో తాను ఇచ్చిన హామీలైన రుణమాఫీ, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం అంటూ 108 అబద్ధాలు ఆడింది నిజం కాదా అని, ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చినట్లు నిరూపించగలరా అంటూ సవాల్ విసిరారు.

కాంగ్రెస్ పార్టీ 1993 సంవత్సరంలోనే నాటి ఉమ్మడి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలోనే 69 కోట్ల రూపాయలతో ఎన్టీసీపీ పథకంలో గొర్ల స్కీంను ప్రవేశ పెట్టిందన్నారు. కేసీఆర్ తన 10 సంవత్సరాల కాలంలో మాయ మాటలతో వంచించి 7 లక్షల 71 వేల కోట్ల రూపాయలు అప్పు చేసి ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి రైతాంగానికి ఏమి చేయకుండానే తెలంగాణను అధోగతి పట్టించారని మండిపడ్డారు. నాడు కాంగ్రెస్ పార్టీ నిర్మించిన శ్రీశైలం, నాగార్జున సాగర్, లాంటి భారీ ప్రాజెక్టులు నిర్మించి 70 సంవత్సరాలు దాటినా చెక్కు చెదరకుండా వున్నాయని, కానీ కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రగల్భాలు పలికారని, కాళేశ్వరం నేడు కృంగిపోయిందని, గుండ్ల పోచమ్మ తెగిపోయిందని, కల్వకుర్తి లిఫ్ట్ పంపులు మునిగిపోయాయని, నాడు వైఎస్సార్ హయాంలో చేపట్టిన కాలువల్లోనే నేడు నీరు పారుతుందని, కేసీఆర్ చేసిందేమీ లేదని, ఒక్క ఎకరానికి కూడా సాగునీరివ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రజలు బుద్ధి చెప్పినా కేసీఆర్ తీరు మారలేదని, హరీశ్‌రావు హుందాతనాన్ని పాటించాలని, నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా ఆచరణాత్మక సలహాలు, సూచనలిస్తే తీసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధంగా వున్నారన్నారు.

వార్షిక బడ్జెట్‌లో సాగు నీటికి ప్రాధాన్యత..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లోని నిధులతో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టును పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. సాగునీటి రంగానికి ప్రాధాన్యతలో భాగంగా కల్వకుర్తి లిఫ్ట్, కెనాల్, అచ్చంపేట ఉమామహేశ్వర లిఫ్ట్ పథకానికి 500 కోట్లు కేటాయించడం జరిగిందని, నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ స్కూల్‌ను మంజూరి చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు.

రాయల నాగేశ్వరరావుని కలిసిన హమాలీలు

ఖమ్మం, జులై 26 :(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా రఘునాథపాలెం జింకలతండా గిడ్డంగుల సంస్థ గోదాములో హమాలీలకు గత కొంతకాలంగా బిల్లులు చెల్లించడం లేదు. తమ బిల్లులను ఇప్పించాలని కోరుతూ హమాలీలు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుని హైదరాబాద్ లో తన ఛాంబర్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన రాయల నాగేశ్వరరావు వెంటనే మాట్లాడి బిల్లులు ఇప్పిస్తానని హమాలీలకు హామీ ఇచ్చారు.

తోలు, పాద రక్షల పరిశ్రమల ప్రతినిధులతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ పియూష్ గోయల్ సమావేశం

న్యూఢిల్లీ, జులై 26 :కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ పియూష్ గోయల్ నిన్న న్యూ ఢిల్లీలో జరిగిన తోలు, పాద రక్షల పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమయ్యారు. 2030 నాటికి తోలు, పాద రక్షల పరిశ్రమను 50 బిలియన్ డాలర్లకు చేర్చడమే దృష్టిని లక్ష్యంగా పెట్టుకోవాలని మంత్రి వారికి సూచించారు.

స్వదేశీ, అంతర్జాతీయ బ్రాండ్స్ పాల్గొనేవిధంగా ప్రసిద్ధ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ భారీ అంతర్జాతీయ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు. అత్యుత్తమ మౌలిక వసతులతో డిజైన్ స్టూడియోను అభివృద్ధి చేసుకోవటానికి పరిశ్రమలో సమన్వయం అవసరం అని పిలుపునిచ్చారు.

నాణ్యత నియంత్రణ ఆదేశాల (క్యూ సి ఓలు) ప్రాముఖ్యతను శ్రీ గోయల్ వివరిస్తూ , వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులనందిచడంతో పాటు "మేక్ ఇన్ ఇండియా" బ్రాండ్ ను ప్రోత్సహించడానికి వీలుగా క్యూ సి ఓలు అమలుచేస్తే పరిశ్రమకి లబ్ధి చేకూరుతుందని అన్నారు. పరిశ్రమకి క్యూ సి ఓలపై ఉన్న ఆందోళనలను పరిష్కరించడానికి, క్యూ సి ఓ సర్టిఫికేషన్ ప్రక్రియను మరింత సులభంగా, సౌకర్యవంతంగా చేయడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.లఘు, చిన్న యూనిట్లను క్యూ సి ఓల పరిధి నుంచి ఇచ్చిన మినహాయింపు కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

వినియోగదారుల కోసం నాణ్యమైన పాద రక్షల కోసం, "మేక్ ఇన్ ఇండియా" బ్రాండ్ ను ప్రోత్సహించడానికి డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డి పి ఐ ఐ టి) 15.03.2024 తేది నుండి తోలు, పాద రక్షల విభాగానికి రెండు క్యూ సి ఓలను నోటిఫై చేసింది. ఇవి 01.08.2024 నుండి అమలులోకి వస్తాయి. తయారీదారులు 01.08.2024 కు ముందు వున్న పాత స్టాక్ ను వెల్లడించి , ఆ స్టాక్ ను 30.06.2025 లోపల అమ్ముకునే అవకాశం కల్పించారు. లఘు, చిన్న యూనిట్లు, ఎగుమతులకు ఉద్దేశించిన పాద రక్షల తయారీకోసం దిగుమతి చేసుకున్న సోల్స్ క్యూ

రాష్ట్ర బడ్జెట్‌ని సవరించి 30శాతం నిధులు కేటాయించాలి

– ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన చేయకపోవడం సిగ్గుచేటు

– ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి తుడుం ప్రవీణ్ డిమాండ్

– ఎస్ఎఫ్ఐ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులదహనం,నిరసన

ఖమ్మం, జులై 26 :(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం కేటాయించకుండా కేవలం 7.3% కేటాయించారని వెంటనే బడ్జెట్ నీ సవరించాలని,ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన చేయకపోవడం సిగ్గుచేటని మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్, రియంబర్స్ మెంట్ పెంపుకు నిధులు ఎక్కడా.. అని తుడుం ప్రవీణ్ ప్రశ్నించారు. స్థానిక ముస్తఫానగర్ లోని శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పింది కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు. దాని గురించి చర్చే లేదు..యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500కోట్లతో ఎలా సాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ 200కోట్లు పోనూ 300కోట్లు పలహారం పంచినట్లు పంచారు. యూనివర్శీటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పాలనలో యూనివర్శీటీలు దెబ్బతిన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శీటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియా కు 1000కోట్లు, మహిళ యూనివర్శీటీ అభివృద్ధి కోసం 500కోట్లు నిధులు నిర్వహణ బాసర ఐఐఐటి అభివృద్ధి అలాగే ఖమ్మం జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శీటీ కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శీటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శీటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్శీటీకే 350కోట్లు పైగా నిర్వహణకు అవసరం కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శీటీ, అగ్రికల్చర్ యూనివర్శీటీ, వెటర్నరీ, హర్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదు. పాఠశాల విద్యారంగంలో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, ముత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15% పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తా మని చెప్పి 7.3% నిధులు మాత్రమే కేటాయించారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తకబడ్జెట్ సవరించి విద్యారంగానికినిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శి దొంతెబోయిన వెంకటేష్, నాయకులు మహేష్, నరేష్, సురేష్, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బడ్జెట్లో బీసీలకు నిరుద్యోగులకు అన్యాయం

జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ మాట్లాడుతు

జోగులాంబ గద్వాల జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశెట్టిన ఈ బడ్జెట్ లో తెలంగాణ బడ్జెట్లో బీసీ లకు నిరుద్యోగులకు నీటి రిజర్వయర్స్ కు అన్యాయం జరిగిందని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ అన్నారు. రాజకీయా విమర్శలు లేకుండా చూసుకున్నప్పటికి అందులో బీసీల పట్ల,నిరుద్యోగులపట్ల, నడిగడ్డ పెండింగ్ ప్రాజెక్టుల పట్ల నడిగడ్డ లో ఉన్నటువంటి ప్రాజెక్టులు నిర్మించినప్పటికి పూర్తిస్థాయిలో నాలుగు టీఎంసీలు ఉన్న ర్యాలంపాడు పూర్తిస్థాయిలో నింపలేకపోతున్నారని, ప్రాజెక్టు నాణ్యత లేక ఆ ప్రాజెక్టు నుండి దిగువ ప్రాజెక్టులకు రావలసిన నీరు రావడం లేదు అని విమర్శించారు. విద్య సౌకర్యాలు, నిరుద్యోగ భృతి పై బడ్జెట్ ఎక్కువ కేటాయింపులు జరుగలన్నారు. బడ్జెట్ పై ఆయన మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ లకు 33,124కోట్లు కేటాయించి, 55 శాతం ఉన్న బీసీలకు కేవలం 9200కోట్లు మాత్రమే కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. . వెనుకబడిన జోగులాంబ గద్వాల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు సరైన నిధులు ఇవ్వ లేదని అంకెల గారడి తప్ప చేసింది ఏమీ లేదు ఇప్పటికైనా బడ్జెట్ లో మార్పులు చేర్పులు చేసి అనమానతలు తొలగించి ఎక్కువ, కేటాయింపుల తో బడ్జెట్ ను ఆమోదించాలని మహేష్ డిమాండ్ చేసారు.

సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి

– పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లాఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రికొత్తగూడెం, జూలై 26 (నేటినిజం ప్రతినిధి) :శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ముందుగా టిఎస్ఎస్పి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మావోయిస్టుల కదలికలపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అధికారులు, సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, ఎస్హై ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడారంగా చరిత్రలో సువర్ణ అధ్యాయం

–చారిత్రాత్మక క్రీడా బడ్జెట్ఇది

–స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి

– సీఎం రేవంత్ చిత్రపటానికి క్రీడాకారుల పాలాభిషేకాలు

-థాంక్యూ సార్ థాంక్యూ సార్ సీఎం రేవంత్ సార్ థాంక్యూ సార్ నినాదాలతో దద్దరిల్లిన ఎల్బీ స్టేడియం

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);క్రీడలకు గతంలో ఎన్నడూ లేనివిధంగా చారిత్రాత్మక బడ్జెట్ కేటాయించినందుకు యావత్తు తెలంగాణ క్రీడా సమాజం పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలియజేస్తుందని

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు. బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఎల్బీ స్టేడియంలో క్రీడాకారులు క్రీడాభిమానుల చే సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి లాభిషేకం చేశారు. థాంక్యూ సార్ థాంక్యూ సార్ సీఎం రేవంత్ సార్ థాంక్యూ సార్ అన్న క్రీడాకారుల నినాదాలతో స్టేడియం మారుమోగిపోయింది. క్రీడాకారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ బడ్జెట్లో క్రీడలకు పెద్దపీట వేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు కేటాయించిన బడ్జెట్ గత ఉమ్మడి రాష్ట్రంలో కానీ తెలంగాణలో పదేళ్ల ప్రభుత్వం కానీ కేటాయించలేదని క్రీడల అభివృద్ధి సంక్షేమానికి నూతన బాటలు వేస్తూ326 కోట్ల బడ్జెట్ కేటాయించడం హర్షణీయమని అన్నారు . ఇది క్రీడా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడారంగ నిష్ణాతులు,క్రీడాకారులు క్రీడాభిమానులు క్రీడా సంఘాల ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తోందని, క్రీడారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల యావత్ తెలంగాణ సమాజం సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ న్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ తో అంచలంచలుగా అన్ని క్రీడా విభాగాల్లో అభివృద్ధి సాధించే విధంగా ముందుకు వెళ్తామని తెలంగాణలో గ్రామీణ క్రీడా రంగా అభివృద్ధికి క్రీడాకారుల సంక్షేమానికిప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. అందరితో సమగ్రంగా చర్చించి పటిష్టమైన ప్రణాళికతో, పకడ్బందీ విధానాలతో ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఉపసంచాలకులు శ్రీమతి అనురాధ, చంద్రారెడ్డి రవీందర్, సుజాత, సూర్యలత ఇంజనీర్ అశోక్ కుమార్ స్టేడియాల అడ్మినిస్ట్రేటర్లు, కోచులు స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ మాటలకే పరిమితం చేస్తున్నాయి

ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అసంతృప్తి

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);:నిన్న కేంద్రం, తాజాగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లు చూస్తుంటే ఆయా ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ అనే అంశాన్ని మాటలకే పరిమితం చేస్తున్నాయని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అసంతృప్తి చేసింది. బడ్జెట్లు ఆసాంతం జనాన్ని సంతుస్టులు చేసే ప్రయత్నాలు చేశారే గానీ పర్యావరణ పరంగా జరిగిన నష్టాన్ని, భవిష్యత్ లో జరగకుండా ఉండేందుకు ప్రత్యేక నిధుల ప్రస్తావన లేదని కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య గురువారం ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. గ్రీనరీ పెంచేందుకు, వ్యవసాయాన్ని సేంద్రియ విధానం తీసుకుపోయేందుకు స్పష్టమైన నిధులు ప్రకటించకపోవడం ప్రభుత్వాల పర్యావరణ ఉదాసీనతకు నిలువెత్తుగా నిలుస్తుందని పేర్కొంటూ, తక్షణమే కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో పర్యావరణ పరిరక్షణకు నిధుల నర్దుబాటు ప్రకటించాలని రంగయ్య డిమాండ్ చేశారు.

రాష్ట్ర బడ్జెట్‌లో మహిళలకు మొండిచేయి ఇచ్చి మాట తప్పిన కాంగ్రెస్

– తెలుగుతల్లి ఫ్లైఓవర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా

– ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీజేపీ రాష్ట్ర మహిళామోర్చ

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బడ్జెట్ లో మహిళా లోకం పై చిన్నచూపు ఇచ్చిన గ్యారంటీలు గాలికి వదిలి మహిళలకు అన్యాయం చేసారని –బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డి విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో మహిళలకు మొండిచేయి ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. శుక్రవారం తెలుగుతల్లి ఫ్లైఓవర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నానిర్వహించారు. సందర్భంగా ప్రభుత్వం దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా శిల్పా రెడ్డి మాట్లాడుతూ మహిళలకు 4 వేల పెన్షన్ ఎప్పటినుండీ ఇస్తారో చెప్పలేదు ప్రస్తావనకు రాని ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఇస్తామన్నారు,విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీ ల ఊసే లేదు..అడ్రస్ లేని విద్యార్థినులకు 5 లక్షల భరోసా కార్డు ఉఊసే లేదన్నారు.ఎన్నికల ముందు 6 గ్యారంటీల పేరుతో మహిళలకు హామీలు ఇచ్చిన సోనియా, ప్రియాంక గాంధీ లు సమాధానం చెప్పుతారా లేక ప్రభుత్వంలో ఉన్న మహిళా మంత్రులు సమాధానం చెప్పుతారా అని శిల్పా రెడ్డి ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ మహిళలకు తీరని అన్యాయం చేసారని. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని పక్షంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.

బడ్జెట్ చూసి కేసీఆర్ కి మైండ్ బ్లాంక్ అయ్యింది

–ముందు చూపుతో రేవంత్ నిధులు వెచ్చించారు కానీ.. కేసీఆర్ కి ఆలోచన లేదు

–ముందు చూపుతో హైదరాబాద్ అభివృద్ధి కి 10 వేల కోట్ల నిధులు కేటాయించారు

–కెసిఆర్ అన్ ఫిట్ అనే కదా ఓడగొట్టారు

–ప్రతిపక్ష నాయకుడిగా శెభాష్ అంటే..పార్టీ ఎంఎల్ఏ లు ఉంటారో ఉండరో అనే భయం

–పత్తాలు అడుడు బీజేపీ.. బిఆర్ఎస్ ఎంఎల్ఏ లకు తెలుసు... మా కాంగ్రెస్ వాళ్లకు ఆడటం రాదు

–టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి

హైదరాబాద్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బడ్జెట్ చూసి కేసీఆర్ కి మైండ్ బ్లాంక్ అయ్యిందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సిఎం రేవంత్ ముందు చూపుతో హైదరాబాద్ అభివృద్ధి కి 10 వేల కోట్ల నిధులు కేటాయించారన్నారు.ముందు చూపుతో రేవంత్ నిధులు వెచ్చించారు కానీ.. కేసీఆర్ కి ఆలోచన లేదు అని అన్నారు. కేసీఆర్,కేటీఆర్ లు రేవంత్....భట్టిలకు అభినందనలు చెప్పాల్సి ఉండే కానీ ప్రతిపక్ష నాయకుడిగా శెభాష్ అంటే... పార్టీ ఎంఎల్ఏ లు ఉంటారో ఉండరో అనే భయం తో విమర్శలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ కి కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా ఇంత బడ్జెట్ పెట్టారా.? అని ప్రశ్నించారు.పదేళ్లలో హైదరాబాద్ కి కేసీఆర్.. నివేందుకు చేయలేదు.నువ్వు అన్ ఫిట్ అనే కదా ఓడగొట్టారు కేసీఆర్ కి మనసులో రేవంత్ కొత్తగా సిఎం అయ్యి కూడా హైదరాబాద్ కి పది వేల కోట్లు పెట్టారు అని అనుకుంటారుమంచి చేస్తే మేము అభినందిస్తం... అంత పెద్ద మనసు కేసీఆర్ కి ఉండదు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ ప్రజా బడ్జెట్.. ప్రజల అభివృద్ధి బడ్జెట్.సిఎం రేవంత్ ముందు చూపుతో హైదరాబాద్ అభివృద్ధి కి 10 వేల కోట్ల నిధులు కేటాయించారు హైదరాబాద్ ఇవేజ్ పెంచేలా చేయడం లక్ష్యం గా మున్సిపల్ శాఖ కూడా తన దగ్గరే పెట్టుకున్నారన్నారు. సిఎం.ఔటర్ రింగ్ రోడ్డు వైఎన్ హయంలో వచ్చిందివ్యూహాత్మకంగా జంటనగరాల అభివృద్ధికి నిధులు కేటాయించారుట్రాఫిక్.. డ్రైనేజ్.. స్లం ఏరియాలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి బడ్జెట్ ఉపయోగ పడుతుంది కేసీఆర్..కేటీఆర్...రేవంత్....భట్టిలకు అభినందనలు చెప్పాల్సి ఉండే

హైదరాబాద్ కి కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా ఇంత బడ్జెట్ పెట్టారా..? కేసీఆర్ వి మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ముందు చూపు ఆలోచన రేవంత్ చేశారు కానీ.. కేసీఆర్ కి ఆలోచన లేదుపిట్ట కథలు చెప్పడం లో కేసీఆర్ దిట్ట బిఆర్ఎస్ బడ్జెట్ హైప్... రేవంత్..బడ్జెట్ ప్రాక్టికల్ హుస్సేన్ సాగర్ లో నీళ్ళు కొబ్బరి నీళ్ల లెక్క చేస్తా అన్నారు.. పదేళ్ళలో ఏమైందిరేవంత్ రెడ్డి బడ్జెట్ లో పెట్టే పనులు చేయబోతున్నారు×ఓల్డ్ సిటీలో మౌలిక సదుపాయాలు కూడా లేవు.జూబ్లీహిల్స్..ఖైరతాబాద్ లో కూడా వర్షం వస్తే మునిగే కాలనీ లున్నాయి జిహెచ్ఎంసి కి 3065 కోట్లు..హెచ్ఎండి కి 500 కోట్లు.. హైడ్రా కి 200 కోట్లు..మెట్రో ఓల్డ్ సిటీ కోసం 500 కోట్లు పెట్టింది బడ్జెట్ లో రేవంత్ నర్కార్సోనియా.. రాహూల్ గాంధీల నాయకత్వం లో రేవంత్ రెడ్డి 2024..25 లోనే హైదరాబాద్ నీ అభివృద్ధి చేయాలని వేస్తున్న ప్లాన్ ఇదికేసీఆర్ విమర్శలు రాజకీయం కోసమేకేసీఆర్ కి విజన్ ఉంటే.. పదేళ్ళలో హైదరాబాద్ కి నిధులు ఎందుకు పెట్టలేదుమాకు విజన్ ఉంది కాబట్టే..10 వేల కోట్లు కి ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. బిఆర్ఎస్ మంచి చేస్తే శెభాష్ అనే ధైర్యం మాకుందికానీ కేసీఆర్ కి అంత దమ్ము ఉండదు పత్తాలు అడుడు బీజేపీ.. బిఆర్ఎస్ ఎంఎల్ఏ లకు తెలుసు... మా కాంగ్రెస్ వాళ్లకు ఆడటం రాదు

పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ గట్టి వార్నింగ్

లడాఖ్ జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏమీ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తోందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాడులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావు అని ప్రధాని తెలిపారు. పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని మా సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం : జూలకంటి రంగారెడ్డి

హైదరాబాద్, జులై 26: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మోదీ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ కేటాయింపులు చేసిందన్నారు. శుక్రవారం సీపీఎం స్థానిక కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన హామీలో కేంద్ర ప్రభుత్వం ఒక్కటీ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, యూనివర్సిటీ ఏర్పాటు, మూసీ నది ప్రక్షాళన, ప్రత్యేక ప్యాకేజీ వంటి హామీలను తుంగలో తొక్కిందని పేర్కొన్నారు.

కేంద్రంలో తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసమే ఏపీకి రూ.15వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లోనూ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం అవసరమైన నిధుల కేటాయింపు జరుగలేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయకపోతే రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

వైసీపీ ప్రభుత్వం ఆర్థిక దోపిడీ వల్ల రాష్ట్రానికి తగ్గిన రూ. 76,795 కోట్ల ఆదాయం

అమరావతి జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గత వైసీపీ ప్రభుత్వం అవలంభించిన ఆర్థిక దోపిడీ వల్ల రాష్ట్రానికి రూ. 76,795 కోట్ల ఆదాయం తగ్గిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేయడంతో పెట్టుబడులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశంలో శుక్రవారం గత ప్రభుత్వ ఆర్థిక అవకతవలకపై శ్వేతపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019-24 మధ్య రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతిందని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను సైతం మళ్లించారని దుయ్యబట్టారు. ద్వాక్రా మహిళల నిధులను కొట్టేశారు. పంచాయతీలకు వెళ్లాల్సిన నిధులను దారి మళ్లించారు. ప్రభుత్వ ఆస్తులను, విశాఖలో ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టారని విమర్శించారు.పోలవరం పూర్తయి ఉంటే ఏపీకి రూ. 45 వేల కోట్ల ఆదాయం వచ్చేదని వివరించారు. ఇసుక అక్రమాల ద్వారా రాష్ట్రానికి రూ. 7 వేల కోట్లు , గనుల దోపిడీ ద్వారా రాష్ట్రానికి రూ.9,750 కోట్ల మేర నష్టం జరిగిందని అన్నారు. రాజధాని అమరావతిని కొనసాగించి ఉంటే విశ్వనగరంగా అభివృద్ధి చెందేదని, రూ. 3లక్షల కోట్ల ఆస్తి , 7 లక్షల ఉద్యోగాలు వచ్చేవని బాబు పేర్కొన్నారు.ఏపీకి ఆదాయ వనరులు భారీగా తగ్గాయని, వృద్ధిరేటు 13.5 నుంచి 9. 5 శాతానికి పడిపోయిందని వెల్లడించారు. 2014-19 టీడీపీ హయాంలో రాష్ట్రాభివృద్ధి కోసం కొత్త పోర్టులు ప్రారంభించామని వివరించారు. ఏపీకి సుదీర్ఘ తీర ప్రాంతం ఉండడం కలిసి వచ్చే అంశమని అన్నారు. కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

పెద్దవంగర మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

మహబూబాబాద్, జులై 26 :(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకలి సమ్మయ్య గౌడ్ తండ్రి ఎరుకలి చంద్రమౌళి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, చంద్రమౌళి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సమ్మయ్య గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, పార్టీ ముఖ్

పిన్నింటి శ్రీనాథ్ జ్ఞాపకార్థం మిత్రుల సేవా కార్యక్రమాలు..

కరీంనగర్, జులై 26 : (నేటినిజం ప్రతినిధి) సామాజిక కార్యకర్త, హిందూ వాది తోట బబ్లు హిందూ (పిన్నింటి శ్రీనాథ్) జ్ఞాపకార్థం కరీంనగర్ లోని తొమ్మిదో డివిజన్లో ఆయన మిత్రులు శుక్రవారం రోజున పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం శ్రీనాథ్ పుట్టినరోజును పురస్కరించుకొని తొమ్మిదో డివిజన్లో గల పలు అంగన్వాడి కేంద్రాల్లో కేక్ కోసి పిల్లలకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. అలాగే హౌసింగ్ బోర్డులో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర అనాథాశ్రమంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మిత్రులు మాట్లాడుతూ ప్రేమతో పిలుచుకునే తోట బబ్లు హిందూ తమ మధ్య లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. మిత్రుడు శ్రీనాథ్ ను ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. అలాంటి మిత్రుడు తమ మధ్యలో లేకపోయినా జ్ఞాపకార్థంగా శ్రీనాథ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.

వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం

స్పష్టం చేసిన మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి

అమరావతి జూలై 26 (ఎక్స్ప్రెస్ న్యూస్); ఏపీలో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థపై కొనసాగుతున్న సందిగ్ధతపై క్లారిటీ వచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేయబోతున్నారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో వాలంటీర్ల వ్యవస్థ కొనసాగింపుపై ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి స్పందించారు. శుక్రవారం శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ.. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వాలంటీర్ల గౌరవ వేతనంపై కూడా ప్రతిపాదనలు వస్తున్నాయన్న విషయాన్ని మంత్రి డోలా వీరాంజనేయ స్వామి వెల్లడించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో విధివిధానాల రూపకల్పన చేస్తామని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తారా.. లేదా.. అని శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి చంద్రబాబు సహా టీడీపీ నేతలు వాలంటీర్ల వ్యవస్థపై విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారంలోకి రాగానే వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తామని ప్రకటనలు చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లు అయోమయంలో పడిపోయారు. పైగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి నెలలో పింఛన్ల పంపిణీ విషయంలోనూ వాలంటీర్ల సేవలను వినియోగించలేదు. దీంతో వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ క్రమంలో మంత్రి ఇచ్చిన సమాధానంతో 2 లక్షల మంది వాలంటీర్లలో నెలకొన్న ఆందోళనకు ఫుల్స్టాప్ పడింది.

ఆగస్టులోనే పంచాయతీ ఎన్నికలు..! రిజర్వేషన్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం..!!

హైదరాబాద్, జులై 26: తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు మరి కొద్దిరోజుల్లోనే నగారా మోగనుంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి, ఆగస్టు నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం.

ఈ రోజు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నందున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగష్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల క్రితం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడించాలని అధికారులకు సీఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును రేవంత్‌కు అధికారులు వివరించారు. ఇప్పటికే కులగణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని అధికారులను సీఎం ప్రశ్నించారు. కర్ణాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినా వివరాలు ఇంకా బయట పెట్టలేదని అధికారులు వివరించారు.

2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. మొత్తానికి ఈ పరిణామాల నేపథ్యంలో గత ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

ఐటీసీ కోహినూర్ లో కేంద్ర రాష్ట్రాల బడ్జెట్ పై జరిగిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ల సమావేశం

కరీంనగర్, జులై 26 : (నేటినిజం ప్రతినిధి) గచ్చిబౌలిలోని ఐటిసి కోహినూర్ లో ప్రముఖ కంపెనీల చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ల సమావేశం ఘనంగా జరిగింది. స్టెడ్ ఫాస్ట్ బిజినెస్ కన్సల్టింగ్, సిఎఫ్ఓ ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు ఆర్థిక నిపుణులు కేంద్ర ప్రభుత్వం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వార్షిక బడ్జెట్ పై చర్చించారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ప్రైవేట్ సెక్టార్ లో ఉన్న అవకాశాలతో పాటు... బడ్జెట్ ని ఆధారంగా చేసుకుని సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు అందించాలనుకుంటున్న పథకాలపై చర్చించారు. ముఖ్యంగా టాక్స్ కి సంబంధించి చేసిన మార్పులతో సామాన్య ప్రజలు పన్నుల చెల్లింపులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా స్టెడ్ ఫాస్ట్ బిజినెస్ కన్సల్టింగ్ సీఈఓ , ప్రముఖ ఆర్థిక నిపుణులు మిథిలేష్ సాయి సన్నారెడ్డి మాట్లాడుతూ... టాక్స్ కి సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని... సరైన ఆర్థిక ప్రణాళిక ద్వారా సేవింగ్స్ తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను పొందాలని సూచించారు. ఇక ఈ రంగంలోకి వచ్చే కొత్త చార్టెడ్ అకౌంటెంట్లు టాక్స్ కి సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకోవడం ద్వారా తమ క్లైంట్లకు సరైన సేవలను అందించగలరని సూచించారు. ఇక భారత ఆర్థిక వ్యవస్థ వడివడిగా ఎదుగుతున్న తరుణంలో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ల పాత్ర చాలా కీలకంగా మారిందని... అనేక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర పెరుగుతున్న ఈ కాలంలో ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉండాలని చీఫ్ ఫ్యానలిస్టులు సూచించారు.. ఫైనాన్షియల్ ఆఫీసర్లు ఇచ్చే కీలక సూచనల ద్వారానే పెట్టుబడులకు సంబంధించి వారి పాత్ర ఎంతో కీలకమని... వారి పరిధిని గుర్తించి సరైన సలహాలు సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు

వైసీపీ పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు గోబెల్స్ ప్రచారం

-మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

అమరావతి జూలై 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : వైసీపీ పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్న చంద్రబాబు శ్వేతపత్రాల ద్వారా వాస్తవాలను దాచి అసత్య ప్రచారంతో నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో రూ. 14 లక్షల కోట్లు అప్పుచేశారని ఆరోపించిన టీడీపీ , గవర్నర్ ప్రసంగంలో రూ.10 లక్షల కోట్లు అప్పులని వినిపించారని దుయ్యబట్టారు. వాస్తవానికి చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చే వరకు రూ. 5.18 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేశామని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన రోజు రూ. 100 కోట్లు మాత్రమే నిలువ ఉందని గుర్తు చేశారు. మేనిఫెస్టో లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేశామని, డీబీటీ ద్వారా బటన్ నొక్కి రూ. 2.71 లక్షల కోట్లు లబ్దిదారులకు జమ చేశామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయవలిసి వస్తుందన్న భయంతో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎందుకు ప్రవేశపెట్టడం లేదో వెల్లడించాలని జగన్ డిమాండ్ చేశారు.

పల్నాడు జిల్లా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణుడు అమాయకుడని జగన్ పేర్కొన్నారు. అతడిపై అక్రమంగా కేసు బనాయించి జైలులో పెట్టారని ఆరోపించారు. వినుకొండలో రషీద్ అనే వైసీపీ కార్యకర్తను దారుణంగా చంపివేశారని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని పేర్కొన్నారు. నారా లోకేష్ ఏకంగా రెడ్‌బుక్ ప్రదర్శిస్తూ బెదిరింపులకు దిగారని ఆరోపించారు. రాష్ట్రమంతా హోర్డింగులు పెట్టి ప్రజలకు ఏం సందేశం ఇవ్వదలుచుకున్నారో చెప్పాలని వివరించారు.

శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న డోన్ ఎమ్మెల్యే

శ్రీశైలం , జులై 26 : శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయం ప్రధాన గోపురం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు ఈవో పెద్దిరాజు, ఏఈవో శ్రీనివాసరావు, అర్చక వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు అమ్మవారి ఆశీర్వచన మండపంలో అర్చక వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి, శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదంతో పాటు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయాల అర్చక వేద పండితులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సైలెంట్ డీహైడ్రేషన్ తో జాగ్రత్తగా ఉండాలి - హైదరాబాద్‌లో కిడ్నీ వ్యాధుల పెరుగుదలకు ఇదే కారణం - ఫ్లూయిడ్, ఎలక్ట్రోలైట్లు తీసుకోవాలి

హైదరాబాద్, జులై 26: సైలెంట్ డీహైడ్రేషన్ తో జాగ్రత్తగా ఉండాలి. ఇది తరచూ గుర్తించబడనది. ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేసేది. భారతదేశంలో ప్రధానంగా తెలంగాణాలో వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుంది. ఈ వాతావరణం మిలియన్ల మందిని నిశ్శబ్దంగా ప్రభావితం చేస్తోంది. డీహైడ్రేషన్ తో దాహం వలే కాకుండా గుర్తించదగిన సంకేతాలు, లక్షణాలు లేకుండా సైలెంట్ డీహైడ్రేషన్ సంభవిస్తుంది. శరీరం క్రమంగా ఫ్లూయిడ్, ఎలక్ట్రోలైట్లను కోల్పోతుంది. దీంతో శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. ఫ్లూయిడ్, ఎలెక్ట్రోలైట్స్ కోల్పోవడం వల్ల డీహైడ్రేషన్‌కు దారి తీస్తుందని మనకు తెలుసు. జ్వరం, వికారం, వాంతులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వేడి సంబంధిత అనారోగ్యాలతో సహా జ్వరం తదితర లేని పరిస్థితులలో కూడా డీహైడ్రేషన్ గమనించవచ్చు. హైదరాబాద్‌లో కిడ్నీ వ్యాధిగ్రస్తులలో వార్షికంగా 10 నుంచి 15 శాతం పెరుగుదల ఉంది. దీనికి కారణం సైలెంట్ డీహైడ్రేషన్. ఇది తదుపరి వచ్చే అనారోగ్య సమస్యలపై జాగ్రత్తగా ఉండమని కోరుతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ మాజీ ప్రొఫెసర్, పీడియాట్రిక్స్ హెడ్ డాక్టర్ సీ సురేష్ కుమార్ మాట్లాడుతూ సైలెంట్ డీహైడ్రేషన్ గుర్తించడం చాలా ముఖ్యమన్నారు. ఎందుకంటే, ఇది తీవ్రమైన వరకు గుర్తించలేమన్నారు. ఈ డీహైడ్రేషన్ సమస్యను అధిగమించడానికి నీరు మాత్రమే సరిపోదన్నారు. ఇది ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి అవసరమైన ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉండదన్నారు. ఎలక్ట్రోలైట్లు సరాలు, కండరాల పని తీరును నియంత్రించడంలో సహాయపడతాయని తెలిపారు. ఈ డీహైడ్రేషన్ పరిస్థితిని పరిష్కరించడం చాలా కీలకమన్నారు. ఎలక్ట్రోలైట్‌లను వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచించిన ఓఆర్ఎస్ తో భర్తీ చేయవచ్చన్నారు. ఇది అతిసార పరిస్థితులలో డీహైడ్రేషన్ పరిష్కరించడానికి ప్రధానంగా సరిపోతుందన్నారు. అతిసారం కాని పరిస్థితులకు శక్తితో కూడిన ఎలక్ట్రోలైట్ రికవరీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. అతిసారం కాని పరిస్థితుల్లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచించిన ఓఆర్ఎస్ సరిపోదని భారతదేశంలోని ప్రముఖ వైద్య నిపుణుల బృందం ధృవీకరించిందని పేర్కొన్నారు. ఇంట్లో తయారు చేసిన ద్రవాలను పరిగణలోకి తీసుకోవచ్చన్నారు. సిద్ధంగా ఉన్న ఎలక్ట్రోలైట్ పానీయాలు అనుకూలమైనవన్నారు. వేగంగా కోలుకోవడానికి, సైలెంట్ డీహైడ్రేషన్ నుంచి బయట పడటానికి సహాయపడుతుందని తెలిపారు. ద్రవం, ఎలక్ట్రోలైట్ తీసుకోవడంపై అవగాహన పెంపొందించడం చాలా అవసరమన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు దీర్ఘకాలిక నాన్ డయేరియా పరిస్థితుల నుంచి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. ఎందుకంటే, పిల్లలు, వృద్ధులు సైలెంట్ డీహైడ్రేషన్ ప్రమాదాలకు లోనవుతున్నారన్నారు. డెంగ్యూ లాంటి సాధారణ జ్వరం వంటి వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకు దారితీయవచ్చన్నారు. మహారాష్ట్రలో ఒక బహిరంగ కార్యక్రమంలో డీహైడ్రేషన్, హీట్‌స్ట్రోక్ కారణంగా కనీసం 13 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇండోర్, హైదరాబాద్‌లో పిల్లలు డీహైడ్రేషన్‌తో విషాదకరంగా మరణించిన సందర్భాలు కలవన్నారు. భారతదేశంలో విషాద సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ బాధాకరమైన సంఘటనలు సైలెంట్ డీహైడ్రేషన్ సమస్యను పరిష్కరించడం అవశ్యకతను నొక్కి చెబుతుందన్నారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రొఫెసర్ (హైదరాబాద్) డాక్టర్ ఎన్ ఎల్ శ్రీధర్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలోనూ డయేరియా లేని పరిస్థితుల్లో వేగంగా కోలుకోవడంలోనూ హైడ్రేషన్ పాత్ర కీలకమన్నారు. ఓరల్ ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్లు కోలుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సైలెంట్ డీహైడ్రేషన్ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఇది ఒక రహస్య పరిస్థితి అన్నారు. ఇది ముఖ్యంగా పిల్లలు, వృద్ధులలో వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితీస్తుందన్నారు. భారతదేశం ఈ ఆరోగ్య సంక్షోభంతో పోరాడుతూ ఉందన్నారు. ద్రవాలు, ఎలక్ట్రోలైట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం ఉత్తమమన్నారు.

నెల్లూరు జిల్లాలో విషాదం.. గోడ కూలి విద్యార్థి మృతి

అమరావతి, జులై 26: ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు ఓ పాఠశాల గోడకూలి విద్యార్థి మృతి చెందిన ఘటన నెల్లూరు జిల్లాలో చోటు చేసుకుంది . బీవీనగర్‌లోని కేఎన్ఆర్ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మహేశ్ అనే విద్యార్థిపై గోడకూలింది. దీంతో విద్యార్థి తీవ్ర గాయాలపాలయ్యాడు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పాఠశాల నిర్మాణాల నాణ్యతపై విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు. పోలీసులు పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. గోడ కూలి విద్యార్థి మరణించడం బాధాకరమని మంత్రి నారాయణ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ. 5లక్షల పరిహారాన్ని అందజేస్తామని ప్రకటించారు. ఘటనపై విచారణ చేయాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు.

మూడు రేట్ల శ్లాబ్లలోకి జీఎస్టీ స్ట్రక్చర్.. తేల్చి చెప్పిన సీబీఐసీ చైర్మన్

న్యూఢిల్లీ, జులై 26 : ప్రస్తుతం దేశీయంగా అమల్లో ఉన్న జీఎస్టీ శ్లాబ్‌ల విధానంపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పరోక్ష పన్నుల శ్లాబ్ వ్యవస్థను కనీస టాక్స్ శ్లాబ్‌లుగా క్రమబద్ధీకరించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జీఎస్టీ అండ్ కస్టమ్స్ విధానంలో అమల్లో ఉన్న క్లాసిఫికేషన్లను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా పునర్వ్యవస్థీకరించనున్నదన్నారు. జీఎస్టీలో మూడు శ్లాబ్‌ల వ్యవస్థ అమల్లోకి తీసుకొచ్చే అవకాశం ఉందని సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు.

ప్రస్తుతం జీఎస్టీలో నాలుగు పన్ను శ్లాబ్‌లు 5శాతం, 12శాతం,18 శాతం,28 శాతం పన్ను విధానాలు అమల్లో ఉన్నాయి. సామాన్య పౌరుడు వినియోగించే వస్తువులపై గరిష్ట, కనిష్ట పన్ను శ్లాబ్, సంపన్న వర్గాలు వినియోగించే వస్తువులపై హయ్యర్ శ్లాబ్ వర్తింప చేయాలని సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. దీనిపై జీఎస్టీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకుంటుంది. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న జీఎస్టీ రిఫార్మ్స్ మీద జీఎస్టీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోనున్నది. ఇందుకోసం నియమించిన జీఎస్టీ కమిటీకి బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి సారధ్యం వహిస్తున్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.

ఆహ్వానము
తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ సాహిత్య అకాడమి
గౌ॥ శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ కాట్రపల్లి కృష్ణమాచార్య, అధ్యక్షులు, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు
డా. దాశరథి కృష్ణమాచార్య
శతజయంతి వేడుకలు
22.7.2024 నుండి 27.7.2024 వరకు
వేదికలు: రవీంద్రభారతి, మహిళా విశ్వవిద్యాలయం, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, నిజాం కళాశాల, ఉస్మానియ విశ్వవిద్యాలయం
దాశరథి సాహిత్య సమాలోచన
దాశరథి శతజయంతి ప్రత్యేక సంచిక 'పునాస' ఆవిష్కరణ
అందరూ ఆహ్వానితులే
తేది: 23.07.2024
సమయం : ఉ.10.00 గంటలకు
వేదిక: తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి
సభాధ్యక్షులు: ఆచార్య వెలుదండ నిత్యానందరావు, తెలుగుశాఖ అధ్యక్షులు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం
ముఖ్య అతిథి: ఆచార్య టి. గౌరీశంకర్, పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం
ప్రత్యేక ప్రసంగం: డా. సంగనభట్ల నర్సయ్య, పూర్వ ప్రధానాచార్యులు, ఓరియంటల్ కళాశాల, ధర్మపురి
ఆంశం : పద్యకవితగా దాశరథి
గౌరవ అతిథి: ఆచార్య ఎం. విజ్జాలత, ఉపాధ్యక్షులు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి (ఇంచార్జి)
విశిష్ట అతిథి: ఆచార్య కె. సరస్వతమ్మ, ప్రత్యేక అధికారిణి, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి
ఆచార్య మసన చెన్నప్ప, విశ్రాంత ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం
డా. గంధ్ర లక్ష్మణరావు, విశ్రాంత ఉపన్యాసకులు
ఆత్మీయ అతిథులు: శ్రీమతి దాశరథి ఇందిర, దాశరథి కుమార్తె
తేది: 24.07.2024
సమయం : ఉ.10.00 గంటలకు
వేదిక: ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్
సభాధ్యక్షులు: డా. కోయి కోటేశ్వరరావు, తెలుగుశాఖ అధ్యక్షులు, ప్రభుత్వ సిటీ కళాశాల
ముఖ్య అతిథి: శ్రీమతి ఎ.వాణీ ప్రసాద్, ఐఏఎస్, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, యువజన, పర్యాటక, సాంస్కృతిక, క్రీడలు
ప్రత్యేక ప్రసంగం: అబ్బుల్ వాహెద్, పాత్రికేయులు, సాహితీవేత్త
ఆంశం : దాశరథి ఆశువాది గేహపద్యం
గౌరవ అతిథి: ఆచార్య పి.బాలభాస్కర్, ప్రధానాచార్యులు, ప్రభుత్వ సిటీ కళాశాల
విశిష్ట అతిథి: ఆచార్య పుంజాల అలేఖ్య, చైర్‌పర్సన్, తెలంగాణ సంగీత నాటక అకాడమి
ఆత్మీయ అతిథులు: శ్రీ. టి. ఉదయవర్మ, కార్యదర్శి, శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం
సాయంత్రం 5.00గంటల నుండి ప్రత్యేక కార్యక్రమం
వేదిక: రవీంద్రభారతి, మెయిన్‌హాల్
డా.వి.వి.రామారావు, బృందంచే
దాశరథి సినిగీతాల స్వరనీరాజనం
తేది: 25.07.2024
సమయం : ఉ.10.00 గంటలకు
వేదిక: హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, గచ్చిబౌలి
సభాధ్యక్షులు: ఆచార్య పిల్లలమర్రి రాములు, తెలుగుశాఖ అధ్యక్షులు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం
ముఖ్య అతిథి: ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, పూర్వ ఉపాధ్యక్షులు, తెలుగు విశ్వవిద్యాలయం
ప్రత్యేక ప్రసంగం: డా. నాళేశ్వరం శంకరం, విశ్రాంత ఉపన్యాసకులు
ఆంశం : వచన కవితా కవితగా దాశరథి
గౌరవ అతిథి: డా. మామిడి హరికృష్ణ, సంచాలకులు, భాషా సాంస్కృతికశాఖ
విశిష్ట అతిథి: శ్రీ మోత్కూరి నరహరి, పూర్వ ప్రధానాచార్యులు, తెలంగాణ సారస్వత పరిషత్తు ఓరియంటల్ కళాశాల
ఆత్మీయ అతిథులు: శ్రీ. దాశరథి లక్ష్మణ్, దాశరథి కుమారులు
తేది: 26.07.2024
సమయం : మ. 2.00 గంటలకు
వేదిక: ఉస్మానియ విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల
సభాధ్యక్షులు: ఆచార్య సాగి కమలాకరశర్మ, ఉస్మానియా విశ్వవిద్యాలయం
ముఖ్య అతిథి: డా. సంబిని సిధారెడ్డి, పూర్వ అధ్యక్షులు,తెలంగాణ సాహిత్య అకాడమి
ప్రత్యేక ప్రసంగం: డా. వి.వి.రామారావు, వ్యాఖ్యాత, ఆకాశవాణి; డా. తిరువగరి శరత్‌చంద్ర, సాహిత్య పరిశోధకులు
ఆంశం: నాటక గేయ కవితగా దాశరథి
గౌరవ అతిథి: శ్రీ బైసా దేవదాసు, సంపాదకులు, నేటినిజం
విశిష్ట అతిథి: ఆచార్య సూర్య ధనంజయ్, ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం; ఆచార్య కాశీం, ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం; డా. బాణాల భుజంగరెడ్డి, సహాయ ఆచార్యులు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం
ఆత్మీయ అతిథులు: డా. గంటా జలంధర్‌రెడ్డి, ఉపన్యాసకులు, ప్రభుత్వ కళాశాల ఖైరతాబాద్; శ్రీ దైవజ్ఞశర్మ, ఆధ్యాత్మికవేత్త
తేది: 27.07.2024
సమయం : ఉ.10.00 గంటలకు
వేదిక: నిజాం కళాశాల, బషీర్‌బాగ్
సభాధ్యక్షులు: డా.వేల్పుల కుమారస్వామి, తెలుగుశాఖ అధ్యక్షులు, నిజాం కళాశాల
ముఖ్య అతిథి: డా. కె. శ్రీనివాస్, సంపాదకులు, ఆంధ్రజ్యోతి దినపత్రిక
ప్రత్యేక ప్రసంగం: డా. ఎం. దేవేంద్ర, ఉపన్యాసకులు, మహిళా విశ్వవిద